303/42

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO పంచటం 55, పంచిన 71

విజయవాడ, సోమవారం 10—6—1968 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు 12 పైసలు

ఆంధ్ర సచిత్రవార పత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది.
ప్రతివారం తప్పక చదువుచున్నారా?

ప్రారంభం 17-6-1968
శ్రీవాణీ బాలవిద్యాలయము
గుంటపాలెం రాయుడుపేట, పూర్ణా కావుపేట, విజయవాడ-2
కిండర్‌గార్టెను తరగతులు మరియు ప్రైమరీ తరగతులకు శిక్షణ యివ్వబడును
విద్యానిలయము! చక్కటి వసతి!!
పూర్వపు ఇంటెండెంటు-యస్. సీతారామయ్య B.A., L.T.
(Retired Regional Deputy Director of Public Instruction)

కోహిమా పోరాటం ఫలితంగా నాగభూమిలో ఉద్రిక్త పరిస్థితి

రాష్ట్రమంత్రివర్గం చేతా జా పరిణామాల పరిశీలన

హిమాచల ప్రదేశ్‌లో సైనిక అగ్రస్థావరాలు

ప్రధాని ఇందిరాగాంధీ సందర్శన

సిమ్లా, జూన్ 9: ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న హిమాచల్‌ప్రదేశ్‌లో సరిహద్దు ప్రాంతంలో అగ్రస్థావరాలు సందర్శించారు. ఈ సైనిక స్థావరాలవద్ద ఆమె సైన్యాధికారులు సైనికులతో వారి సమస్యల గురించిచర్చించి వారి క్షేమ సమాచారాలను గురించి పరామర్శ చేశారు.

సైనికుల నైతిక శక్తి అత్యంత అధికంగా వున్నట్లు ఎటువంటి అవాంతర పరిస్థితినైనా విశ్వాసంతో, ధైర్య సాహసాలతో ఎదుర్కొనేందుకు వారు సన్నద్ధులుగా వున్నట్లు శ్రీమతి గాంధి గమనించారు.

శ్రీమతి గాంధి వెంట ఆమె కుమారుడు సంజయ్, ముఖ్యమంత్రి వర్మాల్, విద్యామంత్రి తమ్‌సింగ్ వున్నారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ జూన్ 9 నేటి అత్యధిక ఉష్ణోగ్రత 104 డిగ్రీలు ఫారన్‌హీట్ ఉన్నది.

శుక్రవారం సంఘర్షణలో క్షతగాత్రులు 200 అనిఅంచనా

యుద్ధవిరమణ గడువు పొడిగింపు ఇక అసంభవమని అభిజ్ఞుల సూచన

కొహిమా, జూన్ 9.

నాగభూమి మంత్రివర్గం నేటి ఉదయం అత్యవసర సమావేశం జరిపి అజ్ఞాత నాగా గెరిల్లాలకు భారతీయ చైనా దళాలకు మధ్య కొహిమా సమీపంలో జూన్ 7 వ తేదీ జరిగిన తీవ్ర సంఘర్షణల ఫలితంగా ఉత్పన్నమైన పరిస్థితిని గురించి చర్చించింది.

సంఘర్షణల వివరాలకోసం ప్రభుత్వం ఎదురు చూస్తోందని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. పూర్తి సమాచారం అందనిదే ప్రభుత్వం ఏలాంటి వ్యాఖ్య చేయజాలదని ఆయన అన్నారు.

ఇదిలా వుండగా నేడు కొహిమాకు అందిన కొన్ని వార్తల ప్రకారం జూన్ 7 వ తేదీ సంఘర్షణలో దాదాపు 200 మంది మరణించడమో, గాయపడడమో జరిగిందని తెలియచ్చింది.

గాయపడినవారిని ఆసుపత్రికి తరలించామని, అయితే భారీ వర్షాలమూలంగా మృతుల దేహాలను పర్వతాలపైనుంచి క్రిందికి తీసుకొని రావడంకష్టమైందనైనా నికాధికారులుచెప్పారు. ఈ ప్రాంతాన్ని దూరపుత్తు భద్రతా దళాలు చుట్టిముట్టి వేశాయని వారు తెలిపారు. కొహిమాలో మాత్రం పరిస్థితి మామూలుగానే వున్నది.

అజ్ఞాత నాగా నాయకులు కొహిమా సమీపంలోని చెడమావద్ద అత్యవసరంగా సమావేశమవుతున్నారు.

—:o:—

శ్రీ కె ఈశ్వరదత్తు కాలధర్మం

ప్రముఖ రచయిత, జర్నలిస్టు

న్యూఢిల్లీ, జూన్ 9: ప్రముఖ జర్నలిస్టు రచయిత, శ్రీ కె. ఈశ్వరదత్తు నేటి మధ్యాహ్నం ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 69 సంవత్సరాలు.

ఆయన వారం రోజుల క్రితం "క్యాన్సర్" (పుట్టుకురుపు) వ్యాధికి చికిత్స నిమిత్తం సఫ్దర్‌గంజ్ ఆసుపత్రిలో చేరారు. నిన్నరాత్రి ఆయన పరిస్థితి ఆకస్మికంగా క్షీణించి, నేటి మధ్యాహ్నం 1—40గంటలకు కన్నుమూశారు.

ఆ సమయంలో ఆయన పక్కన కుమారుడు శ్రీ కె. గోపాలరత్నం, కుమార్తె త్రివేణి సోదరుడు శ్రీ కె. ఆనందమోహన్ వున్నారు.

కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, కేంద్రవర్క్సు గృహ నిర్మాణశాఖామంత్రి శ్రీ జగన్నాథరావు ప్రభృతులు నేటి ఉదయం ఆసుపత్రికి వెళ్ళి ఆయన పరిస్థితిని గురించి పరామర్శించారు.

100 మంది నాగ విద్రోహుల మృతి

కొహిమా, జూన్ 9—జెటోమా గ్రామంలో భద్రతా దళాలకు, నాగ విద్రోహులకు మొన్న శుక్రవారంనాడు జరిగిన సంఘర్షణలోనీనం 100 మంది విద్రోహులు మరణించారని విశ్వసనీయవర్గాల ద్వారా తెలియచ్చింది.

1964 లో యుద్ధ విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత ఇంతటి తీవ్రమైన సంఘర్షణ ఎన్నడూ సంభవించ లేదంటున్నారు. ట్యుగా అవధులలో జరిగిన సంఘర్షణ తెల్లవారు జామున ప్రారంభమై, పెక్కు గంటల పేపు కొనసాగింది.

ఈ సంఘర్షణలో భద్రతా దళాలకు కూడా పెద్ద నష్టం జరిగింది. ఒక వార్త ప్రకారం 50 మందికి పైగా సైనికులు మరణించడమో, గాయపడడమో సంభవించింది.

ఈ ఏడాది ఆరంభంలో చైనానుంచి తిరిగి వచ్చిన అజ్ఞాత నాగాల కోసం భద్రతా దళాల వారు గత మూడు మాసాలుగా అన్వేషిస్తున్నారు.

ఈ సంఘర్షణ రాష్ట్ర మంతటా ఆందోళన కల్గించింది. రేపు జూన్ 30 తో ముగిసే యుద్ధ విరమణను పొడిగించడానికి ప్రభుత్వం ఇష్టపడక పోవచ్చునని ఈ సందర్భంలో అనుకొంటున్నారు.

చర్చి నాయకులు నేటి ఉదయం హడావుడిగా ఇష్టాగోష్ఠి సంప్రతింపులు జరిపారు. విగ్రహం చూపాలని, శాంతి పరిరక్షణకు తోడ్పడాలని ఉభయ పక్షాలకూ వారు విజ్ఞప్తి చేయగలరని తెలుస్తోంది.

నాగభూమి ఆర్థికమంత్రి శ్రీ హాకీషే సేమా రేడియోలో ఒక విజ్ఞప్తి చేస్తూ శాంతి పరిరక్షణకు జీవితాలను అంకితం చేయవలసిందిగా నాగాలను కోరారు.



వాషింగ్టన్‌లో రాబర్ట్ కెనెడి అంత్య క్రియలు

'కింగ్' హంతకుడు

సెయింట్‌లూయిస్‌మిస్సౌరి, జూన్ 9: డాక్టర్ మార్టిన్ లూథర్‌కింగ్‌ను హత్య చేసాడన్న ఆరోపణపై లండన్‌లో అరెస్టు అయిన జేమ్స్ ఎర్ల్‌రే సోదరుడు స్థానిక పత్రిక ఒకదానికి ఇంటర్‌వ్యూఇస్తూ తన సోదరుడు ఈ హత్య కేవలం డబ్బు కోసమే చేసి వుంటాడు అన్నారు. "అతను ఎంతో డబ్బుకు తప్ప మరేదానికి యే పని చేయడు. అతనికి ఈ డబ్బు యిచ్చి హత్య చేయించినవారు కూడా అతను కోర్టుకు వచ్చి ఆ 'కథంతా' చెప్తూ వుంటే వింటూ 'పూరుకోరు' అని జేమ్స్ రే సోదరుడు జాన్ రే అన్నారు. 'రాక్‌వెల్ హంతకునికి ఏ శిక్ష వేశారో ఇతనికి అదే వేయాలని నేను ఆశిస్తున్నాను' అని ఇతను అన్నాడు.

సోదరునివలెనే హంతకుని తుపాకీ కాల్పులకు బలియాయె

సెనేటర్ రాబర్ట్ కెనెడీ భౌతిక కాయాన్ని ఇక్కడి ఆర్లింగ్టన్ జాతీయ స్మశానవాటికలో జూన్ ఎఫ్. కెనెడీ సమాధి సమీపంలో ఖననం చేశారు.

వాషింగ్టన్, జూన్ 9:

జాతీయ నాయకులను ఖననం చేసే ఈ ప్రదేశంలో ప్రశాంతంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని అధ్యక్షుడు జాన్సన్, ఉన్నత ప్రభుత్వ నాయకులు, సెనేటర్లు, పార్లమెంటు సభ్యులు, విదేశీ ప్రముఖులు, కెనెడీ కుటుంబ సభ్యులు అవసర వదనులై తిలకించారు.

సెనేటర్ కెనెడీభార్య ఎథెల్ శవపేటికముందు కొద్ది నిముషాలు మోకరిల్లి, అనంతరం దానిని మృదువుగా చుంబించారు. ఆ తర్వాత వారి 10 మంది పిల్లలలో 9 మంది కూడా శవపేటిక ముందు మోకరిల్లి దానిని చుంబించారు.

స్మశానవాటికవద్ద కెనెడీ భవుతికకాయానికి అంత్యక్రియలు పూర్తి కావడానికి 10 నిమిషాలు ముందు జాన్సన్ దంపతులు ముందుకు వచ్చి కెనెడీ కుటుంబాన్ని ఉద్దేశించి కొద్దిమాటలు పలికారు.

హార్వర్డ్ బ్యాండుదళం "సుందరమైన అమెరికా" అన్న గీతాన్ని ఆలాపిస్తుండగా శవపేటికనుంచి అలంకారాలు తొలగించి వాటిని సెనేటర్ ఎడ్వర్డ్ కెనెడీకి అందజేశారు. ఆయన శ్రీమతి కెనెడికి అందజేశారు. కెనెడీ కుటుంబంలోని బాలికలు శ్వేత వస్త్రధారులై వున్నారు. బాలురు మైనపువత్తులు చేతపట్టుకొని వున్నారు.

జాన్‌ఎఫ్ కెనెడీ భార్య అయిన శ్రీమతి

(మిగతా 6 వ పేజీలో)

భూగర్భవాసంలో రికార్డు స్థాపనకు మహిళ యత్నం

స్కెగ్రెస్, ఇంగ్లండ్, జూన్ 9: భూగర్భంలో నూరు రోజులపాటుండి, భూగర్భవాసంలో ప్రపంచ రికార్డు అధిగమించడానికి ప్రతిజ్ఞ చేసిన శ్రీమతి ఎమ్మా స్మిత్ అనే 43 సంవత్సరాల మహిళను నిన్న ఇక్కడి అమ్యూజ్‌మెంట్ పార్కులో 'భద్రపరిచి' వుంచి నజీవంగా బయటం చేయడం జరిగింది.

భవనం కావడానికి ముందు ఆమె ఎద్దుమాంసం, బియ్యపు వంటకం భుజించింది. ఆమెను ఉంచిన శవపేటిక ఎయిర్ కండిషన్ చేయబడింది. దాంట్లో పడక, బయటవారితో సంభాషించడానికి రేడియో అమర్చబడ్డాయి. ఆహారం, వార్తాపత్రికలు మొదలైనవి ఒక గొట్టం ద్వారా ఆమెకు చేరవేయబడతాయి.

భూగర్భంలోనుంచి బయటికి వచ్చాక ముందుగా హెచ్‌టారు సైకిల్ మీద వేగంగా ప్రయాణం చేస్తానని, ఆ తర్వాత నవంబర్‌లో జరగనున్న తన కుమార్తె వివాహానికి ఏర్పాట్లు ప్రారంభించవలసి వున్నదని ఆమె చెప్పింది.

(యు. ఎన్. ఐ.)

ఔరంగాబాద్‌లో ప్రశాంత పరిస్థితి

అవురంగాబాద్, జూన్ 9: మత కల్లోలాలకు గురి అయిన అవురంగాబాద్ పట్టణం గత అర్ధరాత్రి తిరిగి మామూలు స్థితికి చేరుకున్నది. పరిస్థితి యిప్పుడు పూర్తిగా అదుపులో వున్నదని పోలీసులు నేడిక్కడ చెప్పారు.

నిన్న పట్టణం మెయిన్‌బజార్‌లో ఒక బేకరీ యజమాని ఒక లవ్వను కత్తితో పొడిచిన ఫలితంగా గుంపులు దాడి, పోలీసుల కాల్పుల వల్ల యిద్దరు మృతి చెందారు. 19 మంది గాయపడ్డారు. వీరిలో 8 మందికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

గుంపులు రాళ్లు విసిరినందున డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎస్. జి. గోఖలే, జిల్లా పోలీసు సూపరింటెండెంట్, ఎనిమిదిమంది యితర పోలీసు సిబ్బంది స్వల్పంగా గాయపడ్డారు.

నిన్న సాయంత్రం దహనకాండ, లూటీలు సాగిన వెంటనే రప్పించబడిన సైనిక పటాలం, నగరంలో శాంతిభద్రతల పరిరక్షణలోను, గస్తీలోను స్థానిక పోలీసులకు, ప్రత్యేక రిజర్వు పోలీసులకు సహాయపడుతున్నారు.

నిన్న సాయంత్రం విధించబడిన కర్ఫ్యూ ఉదయం 7.30 గంటలకు ముగిసింది. తిరిగి కర్ఫ్యూ విధించడం జరిగింది. అయితే 144 వ సెక్షన్ మాత్రం అమలులో వుంది

శాసన మండలికి పార్టీ అభ్యర్థులు

నేడే కాంగ్రెస్ ఎన్నికలసంఘం నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 9: ప్రదేశ్‌కాంగ్రెసు ఎన్నికల సంఘం రేపు ఉదయం 9 గంటలకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిబసలో సమావేశమై, శాసన సభనుంచి, మండలికి ఎన్నిక కావలసిన 7 స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించ నున్నది.

శాసన మండలి నాయకుడు శ్రీ తోట రామస్వామి ఇందులో ఒక అభ్యర్థిగా వుంటారని నిర్ధారణగా తెలుస్తున్నది.

తరువాత రేపు ఉదయం ఎన్నికల సంఘం వారు, శ్రీయుతులు కాసువెంగళరెడ్డి, శ్రీ రహమాన్‌ఖాన్(శ్రీకాకుళంజిల్లా) శ్రీ ఎస్.ఆర్. శ్యామరావు (మాజీ మేయరు) వెంకటగిరి కుమారరాజా గారలను కాంగ్రెసు అభ్యర్థులుగా సూచించే అవకాశం హెచ్చుగా కన్పిస్తున్నది.

మిగతా 2 స్థానాలకు పేర్లు నిర్ధారణగా చెప్పగల పరిస్థితి ఇప్పటికి కన్పించటంలేదు.

రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘ సభ్యుడు కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఇచ్చేశ ఢిల్లీనుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు. వెంటనే ముఖ్యమంత్రిని కలుసుకొని కొంతసేపు వారితో మాట్లాడారు.

సభ్యుల పదవీకాలం

అధ్యక్షునితోసహా 30 మందికి జూన్ ఆఖరుకు పూర్తి

హైదరాబాద్, జూన్ 9: జూన్ ఆఖరుకు, శాసన మండలిలోని 90 మంది సభ్యులలో, 30 మంది పదవీ కాలం పూర్తి కానున్నది. అందులో శాసన సభ నుంచి ఎన్నికైన వారి సంఖ్య 10, నామినేటెడ్ సభ్యులు నలుగురు. స్థానిక సంస్థలనుంచి సభ్యులు తొమ్మిదిమంది పట్టభద్రులు నియోజక వర్గం నుంచి సభ్యులు ఏడుగురు.

సోమవారం పదవ తేదీన ప్రదేశ్‌కాంగ్రెసు ఎన్నికల సంఘం ఇక్కడ సమావేశమై కాంగ్రెసు పక్షం నుంచి శాసన సభ నియోజక వర్గం నుంచి శాసన మండలికి కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయిస్తుంది.

శాసనసభ నుంచి ఎన్నిక కావలసినవారిలో అధికారికంగా కాంగ్రెసు నేడు ఏడు స్థానాలకే అభ్యర్థులను పెడుతుందని ఆశిస్తున్నారు. మిగతా మూడు స్థానాలను ప్రతిపక్షాలకు వదల వలసి వుంటుంది. పదవీ కాలం ముగుస్తున్న వారిలో శాసన మండలి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య కూడా ఉన్నారు. మిగతా తొమ్మిది మంది పేరు ఇవి: శ్రీ ఆబుయూసఫ్, శ్రీ ఎం. బి. గౌతమ్, దారవు గోవిందరాజులు, శ్రీ ఎం. వి. జగన్నాథం, శ్రీ ఎస్. మాంకొండారెడ్డి, శ్రీ నీలం రామచంద్రయ్య, శ్రీ పాలాది రామయ్య, మంత్రి శ్రీ తోట రామస్వామి, శ్రీ జి.వి. సుధాకర్ పదిమందికితోడు నలుగురు నామినేట్ సభ్యులు శ్రీయుతులు మందుముల నరసింగరావు, గడియారం వెంకటశేషశాస్త్రి, మిస్ సి. లాజరస్, సైయద్‌అహ్మదుల్లాగార్లు పదవీ కాలం కూడా యీ నెలాఖరుకు పూర్తి కావలసి వుంది. స్థానిక సంస్థల నియోజక వర్గాల నుంచి పదవీ కాలం పూర్తి కావలసివున్న 9 మందిపేర్లు ఇవి: శ్రీయుతులు అప్పసాని అప్పన్నదొర, ఎం. చెన్న కేశవరెడ్డి, ఎన్. వి. గంగరాజు, సి. హెచ్.హనుమంతరెడ్డి, శ్రీమతి కె. కనకరత్నమ్మ, ఆరిఫ్‌ఖాన్, బి. నారాయణమూర్తి, పి. రామమూర్తి, సి. హెచ్. శంకరరావు. పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పదవీ కాలం పూర్తి అవుతున్న వార్లపేర్లు ఇవి:—శ్రీయుతులు డాక్టర్ తోలేటి కనకరాజు, ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు, చెన్నపాటి లక్ష్మయ్య, నిష్మాల సోమయాజులు, పి. శ్రీరామమూర్తి, డి. ఎస్. సుబ్రహ్మణ్యం, టి. ఎస్. రామారావు.

ఆలీబేగ్ మృతి

ప్రముఖ న్యాయవాది

విజయవాడ, జూన్ 9: స్థానిక ప్రముఖ న్యాయవాది విజయవాడ పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ ఆలిబేగ్ నిన్న రాత్రి బెంగుళూరులో మరణించారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు.

శ్రీ ఆలిబేగ్‌కు భార్య, ముగ్గురు కుమారులు యిద్దరు కుమార్తెలు వున్నారు. ఆయన భౌతిక కాయాన్ని నేటి మధ్యాహ్నంవిజయవాడ తీసుకువచ్చారు.

నదీజలాల వివాదాన్ని ట్రిబ్యునల్‌కు పంపే సమస్య

ప్రధానివద్ద నుంచి ఎట్టి నర్తమానం రాలేదని ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 9

కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తమకు గాని, రాష్ట్ర ప్రభుత్వానికి గాని ఇంతవరకు ఏ విధమైన సమాచారం అందలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ తెలియజేశారు.

నదీజలాల వివాదాన్ని కేంద్రప్రభుత్వం ట్రిబ్యునల్‌కు నివేదించినట్లు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తమకు తెలియజేసినట్లు, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ చేసిన పకటనను శ్రీ బ్రహ్మానందరెడ్డి దృష్టికి తేగా నాకు ఇంతవరకు ఈ విషయంలో ప్రధానమంత్రివద్దనుండి ఏ విధమైన సమాచారం అందలేదు అని అన్నారు.

1951 ఒప్పందం అమలుకు అంతర్ రాష్ట్ర నదీజలాల వివాద చట్టంక్రింద ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కేంద్రప్రభుత్వాన్ని ఇదివరకే కోరిన విషయం పాటకులకు విదితమే.

కృష్ణా జలాల వినియోగం విషయంలో 1951 ఒప్పందంలోని ఏర్పాట్లను ఉల్లంఘించకుండా మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలను నిరోధించవలసిందనికూడా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రప్రభుత్వం ఇదివరకే కోరింది.

దేశంమొత్తానికి ఒకే ధర్మాదాయ చట్టం

—కేంద్రం యోచన

కొచ్చిన్, జూన్ 9:

దేశం మొత్తంమీద అన్ని ధర్మాదాయ, మతాదాయ సంస్థల ఆస్తుల పాలనను, వినియోగాన్ని క్రమబద్ధం చేయడానికి ఉమ్మడి ధర్మాదాయ చట్టం ఒకటి చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు న్యాయ శాఖ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నే డిచ్చట వెల్లడించారు.

కీర్తిశేషులు శ్రీ సి. పి. రామస్వామి అయ్యర్ అధ్యక్షతను నియమించబడిన హిందూ ధర్మాదాయ సంస్థల దర్యాప్తు సంఘంవారు ఇలాంటి శాసనం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

మతాదాయ సంస్థలు అన్ని అంశం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి అధికారానికి సంబంధించి వున్నందున, వీటికి సంబంధించిన శాసనాలు చేసే అధికారం కేంద్ర—రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటికీ కలదన్నారు. అయితే కేంద్రం మాత్రం రాష్ట్రాలను సంప్రతించిన మీదటనే వీనికి సంబంధించిన శాసనం చేయగలదని వివరించారు.

మద్రాసు, కేరళ, ఒరిస్సా వగైరా రాష్ట్రాలలో తగిన శాసనాలు కలవని, దేశం మొత్తానికి ఒకే రకమైన శాసనాన్ని అన్ని రకాల ధర్మాదాయాలకు వర్తింపచేట్టు చేయాలన్న యోచన ఇప్పుడు జరిగిందని కూడా శ్రీ మీనన్ తెలియజేశారు.

మంత్రి శ్రీ గోవిందమీనన్ ఢిల్లీ నుంచి విమానంమీద నే డిచ్చటకి వచ్చారు. ఆయన కొన్ని రోజులు ఇక్కడ వుంటారు.

దేశవ్యాప్తంగా కుటుంబ నియంతణ సాధనాల పంపిణీ

కేంద్రంచే సమగ్ర పథకం

న్యూఢిల్లీ, జూన్ 9: దేశవ్యాప్తంగా ప్రజలకు కుటుంబనియంత్రణ సాధనాలను పెద్ద ఎత్తున పంపిణీ చేయడానికి కేంద్ర కుటుంబ నియంత్రణ శాఖ సమగ్రమైన ఒక పథకాన్ని రూపొందించింది. అక్టోబరులో ఈ పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుంది.

వివాహితులైన పురుషులకు ఈ సాధనాలను అందజేయడానికిపోస్ట్‌మెన్‌నుటుయోగించాలన్న ఒక మాదిరికి కేంద్ర కమ్యూనికేషన్ శాఖ అనుమతిని వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది.

ప్రయోగాత్మక పర్యాయ ఆర్డరు 1 నుంచి మూడు నెలలపాటు ఉచిత పంపిణీదారుల ద్వారా ఈ సాధనాలు అమ్మవారికి అన్ని ప్రముఖ వాణిజ్య సంస్థలు అంగీకరించాయి

కేవలం 3 పదములు
NPS-GR-240
గ్వాలియర్ సూటింగ్‌ను సరిగా వర్ణించేవి
"ఫేషన్‌లో ప్రథమ ఎన్నిక"
GWALIOR FABRICS
పెద్ద స్టోర్సు అన్నింటిలోను లభించును
ఏజెంట్లు: చెల్లారామ్స్ (రిషన్ చంద్ చెల్లారామ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్)
3/4, గోడౌన్ వీధి, పోస్టు బాక్సు నెం. 165, మద్రాసు—1.

అకౌంటంట్ జనరల్ వారి కార్యాలయము

ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ 22

అకౌంటంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్, డెప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఆడిట్ అండ్ అకౌంట్స్, పోస్ట్స్ అండ్ టెలిగ్రాఫ్స్, హైదరాబాద్, చీఫ్ ఆడిటర్ సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారి కార్యాలయములో అప్పర్ డివిజనల్ గుమస్తాలు, లోయర్ డివిజన్ గుమస్తాలు, స్టెనోగ్రాఫర్ల ఉద్యోగములలో నియామకమునకు సాధారణ వైటింగ్ లిస్టులో చేర్చబడుటకు గాను దరఖాస్తులు కోరబడుచున్నవి. మొత్తము ఖాళీసంఖ్యలో 14.13 శాతము షెడ్యూలు కులములకు 3.68 శాతము షెడ్యూలు తెగలకును కేటాయించబడినవి. వయోపరిమితి 9. 9.68 తేదీ నాటికి:— అప్పర్ డివిజన్ గుమస్తా ఉద్యోగములకు అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరములకు పైబడి 25 సం. లోపుగను లోయర్ డివిజన్ గుమస్తాలు, స్టెనోగ్రాఫర్లకు 18 సం. లకు పైబడి 21 సం. లకు లోపుగాను వుండవలెను. ఈ క్రింద తెలిపిన మేరకు ఈ క్రింద తెలిపిన వారికి గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు చూపబడును. (1) షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగల మరియు వృత్తి కోర్సులు గుర్తింపు పొందిన స్వర్ణకారులకు 5 సంవత్సరములవరకును, (2) బి.సి. మరియు ఎ. డి. యొక్క 4 వ తరగతి సిబ్బంది లోయర్ డివిజన్ గుమస్తా ఉద్యోగములకు దరఖాస్తు చేస్తున్నట్లయితే, వారికి తగిన అర్హతలున్నట్లు యితే (వారికేడర్‌లో సర్వీసు పరిమితి మేరకు) 7 సంవత్సరములవరకును, (పోస్టల్ ఆడిట్ కార్యాలయములోని మెట్రిక్యులేట్ సార్టర్లకు వయోపరిమితి లేకుండ పరిగణింప బడుదురు) (3) బి. ఎ. మరియు ఎ. డి. యొక్క లోయర్ డివిజన్ గుమస్తాలకు (అగ్రేడులో 4 సంవత్సరముల మొత్తము సర్వీసు పరిమితి) వారు అర్హులు కలిగివుంటే 4 సంవత్సరములవరకును (తంతి తపాల కార్యాలయములలో పట్టభద్రులైన లోయర్ డివిజన్ గుమస్తాలు అప్పర్ డివిజన్ గుమస్తా ప్రమోషను అర్హతనివ్వే పరీక్ష వుత్తీర్ణులై యున్న వయోపరిమితి లేకుండ పరిగణింపబడుదురు.) (4) ఇంకను తూర్పు పాకిస్తాన్, తూర్పు ఆఫ్రికా దేశములనుంచి వచ్చిన కాందిశీకులకు, బర్మా సీలోనులనుంచి వలసవచ్చిన వారికిని కేంద్ర ప్రభుత్వ వుద్యోగములనుండి, రిక్రూటు చేయబడినవారికి, రక్షణ శాఖలో పనిచేసిన డిమోబిలైజ్డ్ వ్యక్తులకు, తొలగించబడిన పూర్తి కాలికపు ఎస్. సి. సి. కాడెట్ ఇన్‌స్ట్రక్టర్లకు కొన్ని షరతుల మేరకు వయోపరిమితిలో సడలింపు వుండగలదు. వృత్తి కోర్సులైన స్వర్ణకారులు మరియు, 4 వ క్లాసుగిరికో తెలిపిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజిల ద్వారా పంపిన యెడల ప్రాధాన్యత చూపే అవకాశము అభించును.

జీతము: అప్పర్ డివిజన్ గుమస్తాలు స్టెనోగ్రాఫర్లు:—రు. 130—5—160—8—200—ఇబి— 8—256—ఇబి—8—280—10—300 మరియు అలవెన్సులు. అప్పర్ డివిజన్ గుమస్తాలు ఒక సంవత్సరము తర్వాత డిపార్టుమెంటల్ పరీక్ష ఉత్తీర్ణులైనట్లయితే ప్రారంభ వేతనము రు. 150 చేయుదురు. స్టెనోగ్రాఫర్లవుద్యోగములకు ఇంటర్వ్యూనకు ఎన్నికైన అభ్యర్థులకు ప్రాక్టికల్ టెస్టు ఇవ్వబడును. నిముషమునకు సుమారుమీడులో 100 పదములు మరియు 120 పదముల వేగముతో కనీస స్థాయిలో సంతృప్తికరముగా పరీక్ష యిచ్చిన వారికి ప్రారంభ వేతనము క్రమముగ రు. 176 మరియు రు. 200 లో పైస్కేలులో నియమింప బడుదురు. లోయర్ డివిజన్ గుమస్తాలు రు. 110—3—131—4—155— ఇబి—4—175—5—180

విద్యార్హతలు: అప్పర్ డివిజన్ గుమస్తాలకు గుర్తింపబడిన యూనివర్శిటీనుంచి డిగ్రీ. పాసు అర్హతలుగల వారికి ప్రాధాన్యత చూపబడును. పై వుద్యోగమునకు అర్హతగా నిర్ణయించిన పరీక్షకు హాజరయిన వున్న అభ్యర్థులు కూడ దరఖాస్తు చేయవచ్చును. కాని ఇంటర్వ్యూకు పిలుపు సమయమునకు ఇతర షరతులు సంతృప్తికరముగా వుండుటతోపాటు సదరు పరీక్ష ఫలితములు ప్రకటించబడి యుండవలెను. లోయర్ డివిజన్ గుమస్తా మెట్రిక్యులేషన్ లేక సమాన పరీక్ష నిముషమునకు 30 పదముల వేగము టైపు చేయగలిగి యుండుట అదనపు అర్హతగ పరిగణించి తగు ప్రాధాన్యత చూపబడును. జీతం స్కేలులో ఇంక్రిమెంట్లు మంజూరు చేయుటము, క్యాసీ—పర్మనెంటు చేయుటకును, కేడర్‌లో కన్‌ఫర్మ్ చేయుటకును అభ్యర్థులు నిముషమునకు 30 పదముల వేగముతో టైపు చేయడంపై ఆధారపడి, ఆఫీసు వారిచే నిర్ణీత కాలములో నిర్వహించ బడు టెస్టులో అర్హత పొందవలెను. స్టెనోగ్రాఫర్లు :—సెకండ్ డివిజన్‌లో మెట్రిక్యులేషన్ లేక సమాన పరీక్షలో వుత్తీర్ణత. షార్టు హాండ్‌లో నిముషమునకు కనీసము 100 పదముల వేగము, టైపింగ్ నిముషమునకు కనీసము 40 పదముల వేగము వుండవలెను. షార్టు హాండు టైపు రైటింగులో హయ్యర్ డిప్లొమాలు కలిగియున్నవారికి ప్రాధాన్యత చూపబడును.

వ్యక్తి చిరునామా వ్రాసిన స్టాంపులు అంటించిన సరళ పరిచిన యెడల దరఖాస్తు ఫారములు పుచ్చుకొనుటకు పోస్టుద్వారామాత్రము సరఫరా చేయుదురు. పూర్తి దరఖాస్తు ఫారములు కావలసినవారు 19—6—68 లోగా వ్రాయవలయును. ఈ కార్యాలయము సరఫరా చేసిన ఫారములలో అభ్యర్థులు స్వంత దస్తూరి లో ఇంక్లినులో పూర్తిచేసి, మార్కుల జాబితా యొక్క అటెస్టు చేసిన కాపీ జతపర్చి అకౌంటెంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారికి జెనిక్‌నెస్ పేరులో (స్వంత పేరుకుకాదు) 4—7—68 నలోగా చేరునట్లు పంపవలెను. ఇదివరకే వుద్యోగము చేస్తున్నవారు, దరఖాస్తులను తమపై అధికార్ల ద్వారా ఈ కార్యాలయమునకు 10—7—68 లోగా చేరునట్లు పంపవలెను. దరఖాస్తులతోపాటు అటెస్టు చేసిన యోగ్యతా పత్రములు, సర్టిఫికేట్లు మాత్రమే పంపవలెను.

అభ్యర్థులు హైదరాబాద్‌లో వ్రాత పరీక్ష లేక ఇంటర్వ్యూకు పోజరు కావలసి యుండును. చెప్పులేక ఇంటర్వ్యూకు హైదరాబాద్‌కు వచ్చుటకు అభ్యర్థులు సంసిద్ధముగా నుండవలెను. షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగల అభ్యర్థులు ఇంటర్వ్యూకు పిలవబడినయెడల నిబంధనల మేరకు ప్రయాణ బత్తెము పొందుటకు అర్హులు. అభ్యర్థులతో ఎట్టి పుత్తర ప్రత్యుత్తరములు జరుపరు. ఏ విధంగా కాన్వాసింగ్ చేసినను అభ్యర్థి తన అర్హత కోల్పోవును.

davp—665 (6)/68

ఇల్లు అమ్మకము

గుంటూరు—4, ఆనందపేర్పేట అగ్రహారపు జమ్మిచెట్టు బజారులో 333⅓ చ. గ. మధ్యగల 8¼ డాబాయిల్లు, అమ్మబడును.

అంబటి పూడి దక్షిణామూర్తి.

ట్రాన్ సిస్టర్లు

కో అసరేటెడ్ పద్ధతిపై రు. 20/—లకే, రు. 330 విలువగల ఆల్‌వేర్డ్ 3 బ్యాండ్, ట్రాన్‌సిస్టర్ పంపబడును, మీ ఆర్డరు ఇంగ్లీషులో వ్రాయండి. Ceylon Traders (APM-22)Post Box 1257, Delhi-6.

హోమియోపతి

ఇంగ్లీషులోనుతెలుగులోను హోమియోపతి వైద్యంపై పోస్టల్‌ట్యూషన్ ఛాన్సులు. వైద్యంచేయుటకుకూడ, ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషను సంపాదింప సంసిద్ధులగుట కును ఇదిమిక్కిలి ఉపయోగమైనది. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్ కొరకు ఈ దిగువ యడ్రసుకు వ్రాయండి.

దీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపత్స్

6, స్ట్రింగర్సువీధి, మద్రాసు—1.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

విజయవాడ డివిజన్, తాడేపల్లి, ట్రాన్స్ పోర్టు షెడ్‌పద్ద సరుకులు లోడింగ్‌మెంటూ లోడింగ్, అన్ లోడింగ్ ఇతర సుండ్రిగా పనులు చేయుటకు కాంట్రాక్టు:

పై పనికి 21—7—68 నుంచి 20—7—1971 వరకు మూడు సంవత్సరములపాటు కాంట్రాక్టు ఇచ్చుటకునిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. నిర్ణీత టెండరు ఫారము, ఇతర సాధారణ షరతులు, సెట్టు ఒకటికి రు. 10 లను స్వయంగా లేక మనియార్డరుద్వారా 20—6—1968 మ. 3 గంటలలోగా వెళ్లించి (ఎట్టి పరిస్థితులలోనిరిగి ఇవ్వరు) డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) వారి కార్యాలయము, దక్షిణ మధ్య రైల్వే విజయవాడవారికి దరఖాస్తు చేసి ఫారములు పొందవలెను. ధరావతు సొమ్ము డివిజనల్ పేమాస్టర్, విజయవాడవారు 29—6—68 మ. 12—00 గంటల వరకు జమకట్టుకొందురు. టెండర్లు 1—7—68 తేది మ. 12—00 గంటలవరకు తీసుకొనబడి అదే రోజు మ. 3—00 గంటలకు తెరిచెదరు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, సికింద్రాబాద్.

పిఠాపురం మున్సిపాలిటీ

టెండరు నోటీసు

పిఠాపురం మున్సిపాలిటీ సకులకు తే. 1-7-68 నుండి తే. 31—3—69 వరకు మేత సప్లయికొరకు తే. 24—6—68 సాయంకాలం 4—00 గం. లోగా పిఠాపురం పురపాలక సంఘ కార్యదర్శివారికి సీలువేసిన టెండర్లు చేరులాగున కోరబడుచున్నవి. క్రొత్త టరీవారిచే గడరు టెండర్లు అదే రోజున గం 4—15 ని. లకు తెరువబడును.

షెడ్యూలును ఒక రూపాయి చెల్లించి పొందవలెను. ప్రతి టెండరుతోను రు. 500లు ధరావత్తు చెల్లించవలెను. ధరావత్తును లోఖం రూపాయిగాని స్టేట్ బ్యాంకు లేక ఆంధ్ర బ్యాంకు డ్రాఫ్టుల మూలముగాని చెల్లించవచ్చును.

(సం) ఎ. సాంబశివరావు

కార్యదర్శి.

పేర నామ విచారణ నోటీసు

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా, అన్నెము సర్వయ్య గారి భార్య చెల్లెమ్మ, ఆమె అక్కగారైన దాసర రత్నయ్యభార్య గంగమ్మ, ఆమెపేర వ్రాసిన పేరునామా రిజిస్టర్‌కొరకై తేది 28—2—1968 న మధిర సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో దాఖలుచేసి యున్నది. లబ్ధి పేరు నామా ఆమె అక్కగారైన దాసర గంగమ్మ తేది 25—12—67 న వ్రాసియున్నది. పదరు గంగమ్మ తేది 27—12—67 న చనిపోయింది. పేరునామాలోని లబ్ధి మధిర రామారావు మంచిర్ల ఊరు మొద్దులగూడెములో యున్నది. దాఖలు చేసుకొనబడెను.

ఆలూరి టెండర్లు సరుకు, ఆలూరి డిపాజిట్లు నగదుతో జతపరచి సకాలములో బొగ్గుతో దాఖలు చేసుకొనవలెను.

క్రమ సంఖ్య	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు
		రు. పై.	రు. పై.
1.	మధిర గ్రామంలో భగవాని కోటిలో మురికి అవ్వుట.	2,800—00	140—00
2.	మధిర గ్రామంలో బండిరివోడ్డి నిర్మించుట.	2,500—00	125—00
3.	మధిర గ్రామములో రెండో రోడ్డులో గిరవాయి రోడ్డు చేయుట.	380—00	20—00
4.	బోనకల్లు మండలో రోడ్డులో కాలువ నిర్మించుట.	4,850—00	243—00
5.	బోనకల్లులో, మెయిన్ బజారులో కాలువ కట్టించుట.	4,800—00	240—00

మధిర, తేది 3—7—68.

(సం.) టి. రామారావు

స్పెషల్ ఆఫీసరు.

ఋణములు పొందండి

రు. 500నుండి రు. 12000 వరకు స్వంత పూచీమీద, వివాహము, వ్యాపారము, గృహము, కారు, స్కూటర్, వగైరాలకు 60 నాయిదాలలో తేలికగా చెల్లించ వచ్చును. వేజి ఇంక్లీషు లేక హిందీలో ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Kuber Finance (P) Ltd, (APM) Seetle, Amritsar.

బాసియర్ హిం సంపత ట్రైనింగు కాలేజి మారికుపేట, తెనాలి.

పై విద్యాలయము తిరిగి 12—7—68 నుండి ప్రారంభించబడును. శిక్షణ కాలము 9 నూరుమలు. హిందీ ప్రచార సభ హైదరాబాద్‌వారి "భూషణ" పరీక్షలోగాని దక్షిణభారత హిందీ ప్రచార సభవారి విశారద పరీక్షలోగాని ఉత్తీర్ణులైనవారు ప్రవేశమునకు అర్హులు. గాన ట్రైనింగులో చేరదలచినవారు ది. 5—7—68 లోగా 50 పైసల పోస్టలు స్టాంపులు పైచిరునామాకువంపినచో అప్లికేషను ఫారము పంపబడును. ట్రైనింగ్ కాలములో స్టైపెండ్ లభించును. హాస్టలు వసతులు గలవు.

ఈశ్వర లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్.

హిందూపాఠశాల - మచిలీపట్నం

ఫుస్తకారంభం: 28-6-1968

దరఖాస్తులు 12 జూన్ 1968 నుంచి రిజిస్ట్రరు చేసుకొనెదరు. అడ్మిషన్లు 1968, జూన్ 17 నుంచి ప్రారంభమగును.

అనేకరకములైన కాంబినేషన్లతో ఈక్రింది కోర్సులలో విద్య బోధింపబడును.

1. ప్రీ యూనివర్శిటీ కోర్సు.
2. మూడు సంవత్సరముల డిగ్రీకోర్సు : బి. ఏ., బి. ఎస్‌సి., బి. కామ్., డిగ్రీ కోర్సులు. వివరములు ప్రాస్పెక్టసులో చూడవచ్చును.

అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు— మా ట్యుటోరియల్ పద్ధతితో వ్యక్తిగత పర్యవేక్షణ —క్రీడలకు మంచి సౌకర్యములు— సీ ఏటీ కాయేడు మంచి ఫలితములు—హెచ్చు సంఖ్యలో పస్టుక్లాసులు, డిస్టింక్షనులు— శరీర ధారఢ్యము గల విద్యార్థులందరికి ఎక్స్. శిక్షణ—హాస్టలు వసతి అభించగలదు. హాస్టల్‌లో ప్రవేశమునకు దరఖాస్తు ఫారములు రు. 2 —లను వెల్లించి పొందవచ్చును.

ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారములకు 0—50 పైసలు పోస్టు స్టాంపులు పంపుతూ దరఖాస్తు చేయండి.

ప్రిన్సిపల్ ఇన్‌ఛార్జి.

విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్

టెండరు నోటీసు

ఆర్—2 ప్రాంతములో గట్టి ఫ్లేసింగు చేయుటకు మరియు వాల్టేరు స్టేషనురోడ్ పొడవున సర్వేస్ (డ్రెయిన్ కట్టుటకు అను భవమున కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారము లలో సీలువేసిన టెండర్లు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టుట్రస్టు వారిచే 4—7—68తేదీ మ. 3 గంటలవరకు అందుకొనబడి, అదే రోజు మ. 3—05 గంటలకు టెండరు కమిటీవారిచే, హాజరైన టెండరర్ల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు ఆఫీసు పనిచేయు యే దినమునందైనను టెండరు సెట్టు ఒకటికి రు. 2 (రెండు రూపాయలు మాత్రం) వంతున ఫైనాన్షియల్ అడ్వైజర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్టువారి వెల్లించి పొందిన రశీదును దరఖాస్తుతోపాటు జతపరచి పంపి, చీఫ్ ఇంజనీరు, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు వారినుండి పొందవచ్చును.

టెండరుదారు గడచిన మూడు యేండ్ల లోనూ ఇటువంటి పనులను రు. 4,57,082 విలువకు తక్కువగాకుండా చేసినట్లు తగిన బుజువును దరఖాస్తుతోపాటు జతపర్చి పంప వలయును. అట్టు జతపర్చి పంపనియెడల టెండరు ఫారములు జారీచేయబడవు.

టెండరు ఫారములు వగైరా పోస్టుద్వారా కావలసినవారు ఒక్కొక్క సెట్టుకు రు. 2/— (రెండు రూపాయలు మాత్రం) స్వాకింగు మరియు పోస్టు ఖర్చులకు గాను అనదముగా చెల్లించవలెను.

ఎస్టిమేటు మొత్తం : రు. 4,57,082—

ఎస్. సుబ్బారావు,

చీఫ్ ఇంజనీర్.

పలగర పంచాయితి - టెండరు నోటీసు

RC No. 2/68 తేది 3—6—68

శ్రీకాకుళం జిల్లా, పోలాకి తాలూకా, పలగర గ్రామ పంచాయితీ యేరియాలోగల ఈ క్రింది నిర్దేశించిన పనులు 1968—69 సం.లంలో పని చేయుటకు, సీలు వేసిన కవరులో దరఖాస్తు చేయబడినవి. ఈ దిగువ పంతుపరచబడినవి తేది 12—6—68 మధ్యాహ్నం 4—00 గంటలవరకూ పలగర పంచాయితీ ఆఫీసులో పుచ్చుకొనుటకు, ఆ రోజు 5—00 గంటలకు టెండర్లదార్ల సమక్షములో తెరువబడును.

ఆలూరి టెండర్లు సరుకు, ఆలూరి డిపాజిట్లు నగదుతో జతపరచి సకాలములో బొగ్గుతో దాఖలు చేసుకొనవలెను.

క్రమ సంఖ్య	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు
		రు. పై.	రు. పై.
1.	పలగర గ్రామంలో భగవాని కోటిలో మురికి అవ్వుట.	2,800—00	140—00
2.	పలగర గ్రామంలో బండిరివోడ్డి నిర్మించుట.	2,500—00	125—00
3.	పలగర గ్రామములో రెండో రోడ్డులో గిరవాయి రోడ్డు చేయుట.	380—00	20—00
4.	బోనకల్లు మండలో రోడ్డులో కాలువ నిర్మించుట.	4,850—00	243—00
5.	బోనకల్లులో, మెయిన్ బజారులో కాలువ కట్టించుట.	4,800—00	240—00

పలగర, తేది 3—6—68.

(సం.) టి. రామారావు

స్పెషల్ ఆఫీసరు.

కావలెను

నల్లగొండజిల్లా పాజారు వగరు సంక్షిప్త మహిళా మెట్రిక్ పాటశాలలో పని చేయుటకు ట్రెయినింగ్ పొందిన గ్రాడ్యుయేట్ అభ్యర్థినులు 12—6—68 వరకు దరఖాస్తులు పంపవలెను. రాష్ట్ర వేతనములు వర్తించును. నంకాయల వీరయ్య. కార్యదర్శి.

కావలెను

"S. P. B. V. D. Sabha High School పుష్పగిరి, మాధవరం (పోస్టు), కడప (జిల్లా) నందు పనిచేయుటకు పూర్తి అర్హతగల ప్రధానోపాధ్యాయుడు, లెక్కలు సైన్సు బి. ఇడి. తెలుగుగ్రేడు I&II పండితులు కావలెను. అప్లికేషన్లు శ్రీ M. N. వెంకయ్య కిరస్తాందెంలుగారికి పంపుమా వాటి నకలు కడప D E-O. గారికి పంపవలెను.

లక్ష్మీబాయి కాలేజి ఫిజికల్ ఎడ్యుకేషన్

శక్తినగర్, గ్వాలియర్—2, (ఎం.పి)

ఈ కాలేజి యందలి వివిధ కోర్సులలో ప్రవేశము పొందుటకు దరఖాస్తులు దాఖలు చేయవలసిన ఆఖరుతేదీని 30 జూన్, 68 వరకు పొడిగించడమైనది.

ప్రిన్సిపాల్.

ఏజంట్లు కావలెను

సుదేశ్ టెరిక్వీన్ పాంట్లు, షర్టింగులు కమిషన్ పద్ధతిమీద ఏజెంట్లు కావలెను. ఇవి తక్కువరేట్లుకు, మన్నికకు, నికరమైనవి నగరంటే రంగుకు, నేటి కాలమునకు తగిన వర్ణములకు ఖ్యాతిగాంచినవి. ఉచిత శాంపిల్స్‌కు వ్రాయండి.

Sudesh Textile Mills Ludhiana.

హిందూకాలేజి గుంటూరు

28 జూన్ 1968 తేదీ ఉదయం 10 గంటలనుండి రోజువారీ పనికి పునః ప్రారంభ మగును. అన్ని ముఖ్యమైన కాంబినేషనులలో P.U.C., B.A., B.Sc., & B,Com తరగతులకు విద్య గరుపబడును.

కళాశాల కార్యాలయం, 13 జూన్ 1968 నుంచి మ. 12 నుండి సాయంత్రం 5 గంటల వరకు తెరచి యుంచబడి ప్రవేశములకు దరఖాస్తు చరలబడును. P.U.C. & డిగ్రీ తరగతులకు దరఖాస్తు ఫారములు తీసుకొనుటకు ఆఖరు తేదీలు వరుసగా 21 & 25 జూన్.

ప్రాస్పెక్టస్ & అప్లికేషన్ ఫారములకు గాను రు. 2/—లు ప్రిన్సిపాల్ హిందూకాలేజి, గుంటూరు వారి పేరు మీద తీసిన క్రాస్డ్ పోస్టల్ ఆర్డరుద్వారా చెల్లించి దరఖాస్తులో స్వంత చిరునామా వ్రాసిన 40 పైసల తపాలాబిళ్లలు అంటించిన 9" × 4" సైజు గల కవరు పంపి పొందవచ్చును.

పరిమిత సంఖ్యలో మాత్రమే పోస్టలు వసతికలదు.

(సం.) వై. ఎస్. ఆర్. చంద్రన్,

ప్రిన్సిపాల్,

తేది. 7—6—68.

శివకోడు గ్రామ పంచాయితీ

కొబ్బరిమొక్కలు నస్సలు చేయుటకు టెండరు నోటీసు

తూర్పు గోదావరిజిల్లా, రాజోలు తాలూకా శివకోడు గ్రామ పంచాయితీకి కావలసిన 400 కుందమామల కొబ్బరి మొక్కలు నస్సలు చేయుటకు సీలువేసినటెండర్లు 21—6—68 సాయంకాలం 4 గంటలవరకు తీసుకొనబడును అదే రోజున సాయంకాలం టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

షరతులు (1) కోటేషన్‌దార్లు రూ.200 డిపాజిట్ కట్టి దాని రశీదుతో సీలువేసిన కవర్లలో కోటేషన్లు దాఖలు చేసుకోవలెను. (2) కుందమామ మొక్కలు మాత్రమే నస్సై చేయవలెను. (3) ఈ మొక్కలను పంచాయితీ నిర్ణయించిన చోట్ల కందబ్బ, చెరువుగట్లు, పట్టణస్థింతగట్లు, పీడ పాతి అప్పజెప్పవలెను. (4) సీలువేయని కోటేషన్లు, డిపాజిట్‌లేని కోటేషన్లు తిరస్కరింపబడును. తదితర వివరములు పంచాయితీలో తెలుసుకోగలరు.

(సం.) కేలంగి వీరభద్రరావు,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

శివకోడు 5—6—68

సాంకేతిక విద్యావిషయము

రేడియో మరియు టెలివిజన్ కోర్సు పరిధి, ప్రభుత్వ I.S.C. మరియు లండన్ డిప్లొమా పరీక్షలకు హాజరుకావచ్చును. మూతిక్ చదివిన వారందరు గవర్నమెంటు, రైల్వేలు, పోలీసుశాఖ లలో ఉద్యోగములు చేయుచున్నారు. 20 సం॥ అనుభవముతో దక్షిణ ఇండియాలో కెల్లా శ్రేష్ఠమగు సంస్థ. ప్రాస్పెక్టస్ మరియు 0—50 పైసా పంపవలయును. National Radio & Television Institute (Govt. Recogd) Venkatesa Agraharam, Mylapore, Madras-4

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నోటిఫికేషన్

నేషనల్ లోన్ స్కాలర్‌షిప్ పథకము — 1968.69

1. 1968—69 సంవత్సరమునందు, నేషనల్ లోన్ స్కాలర్‌షిప్పులు సంజూరు చేయుటకై అర్హులైన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరడమైనది.

2. అర్హతలు:

(ఎ) అభ్యర్థులు కడపటి అఖరు పోర్టు/యూనివర్శిటీ పరీక్షలు అనగా ఎస్. ఎస్. ఎల్. సి/హెచ్. ఎస్. సి/హెచ్.ఎస్.ఎస్.ఎల్.సి/పి. యు. సి/బి. ఏ./బి. కామ్/బి. ఎస్‌సి/ఎం. ఎ./ఎం. ఎస్‌సి/ఎం. కామ్. లేక అందుకు సమానమైన పరీక్షలు, టెక్నికల్ లేక ప్రొఫెషనల్ కోర్సులందు—కనిపము మొత్తముమీద 50% మార్కులతో ఉత్తీర్ణులై యుండవలెను.

(బి) పాఠశాలల కాలేజీలలోను, లేక కరస్పాండెన్సు కోర్సులను చదువుచున్న అభ్యర్థులు లేక పూర్తి కాలం ఉద్యోగము యుచున్న అభ్యర్థులు యూనివర్శిటీ నిర్ణయించిన అర్హులు.

(సి) తల్లిదండ్రుల ఆదాయము-అభ్యర్థి లేదా ఆదాయమున్నచో దాని తోకూడా చేర్చి తేది 31-3-68 నాటికి పాలకు రు. 6,000/— మించని విద్యార్థులు యూనివర్శిటీ నిర్ణయించిన అర్హతగల ప్రధానోపాధ్యాయుడు, లెక్చరర్ సైన్సు బి. ఇడి. తెలుగుగ్రేడు I&II పండితులు కావలెను. అప్లికేషన్లు శ్రీ M. N. వెంకయ్య కిరస్తాందెంలుగారికి పంపుమా వాటి నకలు కడప D E-O. గారికి పంపవలెను.

లక్ష్మీబాయి కాలేజి ఫిజికల్ ఎడ్యుకేషన్

శక్తినగర్, గ్వాలియర్—2, (ఎం.పి)

ఈ కాలేజి యందలి వివిధ కోర్సులలో ప్రవేశము పొందుటకు దరఖాస్తులు దాఖలు చేయవలసిన ఆఖరుతేదీని 30 జూన్, 68 వరకు పొడిగించడమైనది.

ప్రిన్సిపాల్.

ఏజంట్లు కావలెను

సుదేశ్ టెరిక్వీన్ పాంట్లు, షర్టింగులు కమిషన్ పద్ధతిమీద ఏజెంట్లు కావలెను. ఇవి తక్కువరేట్లుకు, మన్నికకు, నికరమైనవి నగరంటే రంగుకు, నేటి కాలమునకు తగిన వర్ణములకు ఖ్యాతిగాంచినవి. ఉచిత శాంపిల్స్‌కు వ్రాయండి.

Sudesh Textile Mills Ludhiana.

శ్రీ వేంకటేశ్వర వేదాంత వర్ధిని సంస్కృత కళాశాల

సీతారాంబాగ్, హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్.

శ్రీవేంకటేశ్వర వేదాంతవర్ధిని సంస్కృత మహావిద్యాలయము వేసవి విరామాంతరము జూన్ 20 వ తేదీ తెరువబడును. ఈ మహా విద్యాలయములో సంస్కృత శాస్త్రాధ్యయనమునకు అవకాశమున్నది. ఈ మహా విద్యాలయము ఉస్మానియా యూనివర్శిటీకి అనుబంధమై యున్నది. యూనివర్శిటీ కోర్సుల ప్రకారము యింట్రెన్సు (Entrance) Dip. O.L., B.O.L. పరీక్షలకు పాంప్రదాయమైన బోధన పద్ధతుల ప్రకారము శిక్షణ పొందగెదరు. శిక్షణ యజుర్వేదము, సర్వశాస్త్ర మనాంతము, అధ్యయనము చేయుటకు అవకాశమున్నది. విద్యార్థు లందరికి ఉచిత భోజనవసతి సౌకర్యమున్నది.

కోర్సులు ప్రాథమిక తరగతులు

1. Pre Entrance	I	సం. ము
-do-	II	,,
-do-	III	,,
-do-	IV	,,

పాఠ్యగ్రంథములు ప్రిన్సిపాలు. ఆధ్యాపక బృందమువే నిర్ణయింపబడి యథాను కూలముగా శిక్షణ యివ్వబడును. సంస్కృత మందలి ప్రాథమిక జ్ఞానమున్న విద్యార్థులను పరీక్షించి యోగ్యతాను గుణమువ ఆయా ప్రాథమిక తరగతులలో చేర్చుకొందురు. ఈ తరగతులలో చేరగోరు విద్యార్థులు ప్రాథమిక విద్య (ఐదవ తరగతి) వృత్తిర్ణులై లేక ప్రాంతీయ భాషలో చదువను, వ్రాయు ధారాళముగ చేర్చి యుండవలయును. వది సంవత్సరము. సుండి 14 సంవత్సరములు వయస్సు లోపువారే యుండవలయును.

2. Entrance:— ఉస్మానియా యూనివర్శిటీ నిర్ణయించిన పాఠ్యాంశముల ననుసరించి శిక్షణ సొసంగబడును. సంవత్సరాంతమున యూనివర్శిటీ వారు పరీక్షల నిర్వహింతురు. ఈ తరగతిలో చేరగోరు విద్యార్థులు సంస్కృత కావ్యనాటికి గ్రంథములు చదివినవారై యుండవలయును. సంస్కృత పాఠశాలలో ప్రాథమిక తరగతులను పూర్తి చేసినవారైనచో ఆయేరకు ఆయా పాఠశాలలనుండి విడుదల పత్రములు (టి.సి.) తీసుకొని రావలయును. ప్రైవేటు అభ్యర్థులను పరీక్షించి చేర్చుకొందురు.

3. Dip. O. L:— రెండు సంవత్సరముల కోర్సు, ఉస్మానియా యూనివర్శిటీ నిర్ణయించిన పాఠ్యాంశముల ననుసరించి శిక్షణ పొందగలదు.

Group,I Paper I } తెలుగు యూనివర్శిటీ పరీక్ష.
,, II ,, I } సంస్కృతము
do- II } (General) సామాన్యాంశములు
do- III
Group,III ,, I } అభిమానాంశము
do- ,, II } (Optional)
do- ,, III } వేదాంత, న్యాయ, వ్యాకరణ, అలంకార శాస్త్రములలో
do- ,, IV

పై కోర్సులో చేరుటకు 1. Entrance (సంస్కృతము) O.U., 2. P H.Sc లేక మెట్రిక్ O. U., 3. Entrance (A.P. Govt.) 4. O.S.S.L.C. S.S L.C., Metric లలో గాని పై పరీక్షలలో సమానముగా పరిగణింపబడిన యే యితర యూనివర్శిటీ పరీక్షలలోనైనను పుత్తీర్ణతనొంది యుండవలెను. H.S.C., Metric, S.S.L.C. పరీక్షలలో సంస్కృతము అభిమానాంశముగ (Optional) పుత్తీర్ణులైనవారికి ప్రాధాన్యత నొసగబడును. Dip. O.L. మొదటి సంవత్సరములో చేరిన విద్యార్థులు వారు లోగడ పరీక్షలలో సంపాదించిన మార్కుల అధిక్యతను (Merit) బట్టి ప్రభుత్వమువారిచ్చు స్కాలర్‌షిప్పు పంపిణీకుటకు అర్హులగుదురు.

4. B.O.L:—కోర్సులో యూ నDip. O.L. నకు రెండు సంవత్సరముల కోర్సు. 2వ సం.ము చివర యూనివర్శిటీ పరీక్ష మొదటి సంవత్సరములో చేరగోరు విద్యార్థులు, యీ క్రింది పరీక్షలలో పుత్తీర్ణులై ఉండవలయును. Dip, O. L. (O.U.) గాని దానితో సమానముగా పరిగణింపబడిన యే యితర యూనివర్శిటీ పరీక్షలోగాని పుత్తీర్ణులై యుండవలయును.

1. Siromani (Preliminary).
2. Vidya Praveena (Pre).
3. Vidwan A. (Pre).

B.O. L. పుత్తీర్ణులైన వారు O. U. వారి B. A. పరీక్షలో యింగ్లీషు రెండు పేపర్లు, వ్రాసి పుత్తీర్ణులైనచో ఎమ్. ఏ. పరీక్షకు కూర్చొనుటకు అర్హులు. Dip. O.L; B.O.L. తరగతులలో చేరగోరు విద్యార్థులు O.U. గాక యితర యూనివర్శిటీ పరీక్షలు వ్రాసినచో

1968 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టుకార్డుమీద మీ పుట్టిన తేదీనైనా వ్రాసి, మీ లగ్నము రాయండి. మేము మీకు దాన్నుండి ముఖ్య సంఘటనలు అనగా వ్యాపారంలో లాభనష్టాలు, ఆరోగ్యములో ప్రమాదాలు, ప్రయాణాలు, ఖర్చు, పిల్లల జననము, వివాహం, మీ ఇంట్లో పెట్టిన పెట్టెలు మరియు మీ నక్షత్రములకు తగిలేయోగాలు వివరములు రు. 1—25 లకే పంపెదము. ఫీజు అడగము. ఎక్కువ వివరాలకు అడ్రస్సు రాయండి.

Pt. DEVDUTT SHASTRY
Raj Jyotshi, (APM) P.B. 86,
JULLUNDER CITY.

పోరు సహకార కేంద్ర బ్యాంకు స్వర్ణోత్సవ సభలో (మే 28) ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి. వేదికపైన కేంద్రమంత్రి శ్రీ సురుపాటిస్వామి, రాష్ట్ర మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి గార్లను కూడా చూడవచ్చు.

హనుమాన్, సుదర్శన్, సంగోలు, నెల్లూరు, తిరుపతి, నరసరావుపేట, కడప, అనంతపూరు, కర్నూలు, ఒంగోలు మరియు విజయవాడ ప్రజల పేరున నమస్కరించి తెలియజేయునది!

నీ జన్మల కన్నింటికి కవిరాజ పండిట్ దుర్గాదత్తశాస్త్రి వైద్య వాచస్పతిని పంపుదుము.

విజయవాడ: 10 జూన్ (ఉ. 7—30 నుండి సా: 1 వరకు మరియు సా. 4.00 నుండి రా. 7—00 వరకు) హోటల్ నునుతిబిల్డింగ్స్, గాంధీనగర్, ఫోన్: 3286.
గుంటూరు: 11 జూన్ (ఉ. 7—30 నుండి మ. 1 వరకు సా. 4 నుండి 7) ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్, ఫోన్: 181
ఒంగోలు: 12 జూన్ (ఉ. 7—30. నుండి సా. 6 వరకు) హోటల్ అభిలాష్, జి. టి. రోడ్, ఫోన్: 171.
నెల్లూరు: 13 జూన్ (ఉ. 7—30 నుండి సా. 6) శ్రీ కోమల లాడ్జి, కనకా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎదురుగా ఫోన్ 376
తిరుపతి: 14 జూన్ (ఉ. 7—30 నుండి సా. 6 వరకు) బాలాజీ లాడ్జి. ఫోన్ 4.
మదనపల్లి: 15 జూన్ (ఉ. 7—30 నుండి సా. 6 వరకు) ఆశోకా హోటల్.
కడప: 16 జూన్ (ఉ. 7—30 నుండి సా. 6 వరకు) జైరామ్ విలాస్, పోస్టాఫీస్‌రోడ్
అనంతపూరు: 17 జూన్ (ఉ. 7—30 నుండి సా. 6 వరకు) రాయల్ రిట్రెషింగ్ రూమ్సు భద్రి బిల్డింగ్స్, బళ్లారిరోడ్.
కర్నూలు: 18 జూన్ (ఉ. 7—30 నుండి మ. 1 మరియు సా. 4 నుండి 7 వరకు) ఉడ్‌లాండ్స్ హోటల్. ఫోన్: 220.
కదిరి: 19 జూన్ (ఉ. 7—30 నం. నుండి మ: 2 గంటలవరకు) ట్రావెలర్స్ బంగళా.
మద్రాసు: 20 & 21 జూన్ (ఉ. 7—30 నుండి మ: 1 వరకు సా. 4 నుండి 7వరకు), ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్, మైలాపూర్, ఫోన్: నెం 83111.
మిషం కూడా అవసరం కాకుండుటకు పిలు విమానంలోనే ప్రయాణం చేస్తారు. పై తేదీలు గురించి వారి ప్రశస్తమైన వైద్య సంగతులు పొందండి.

* గుండె జబ్బులు * నరముల దౌర్బల్యము * విషరక్తములు * బీర్ణాశయ వ్యాధులు * సతి భర్తల * మార్పు * అతిమూత్రము * శ్వేత కుష్ఠు * భగందరము * ఉబ్బసము * మూలశంఖ * తుంటినొప్పులు వగైరాకు సంప్రదించండి.

KALPA PHARMACY,
Navratna Chowk, Jullundur City.
KP-NP-12-L

సైన్యానికు, నైతిక శక్తికి సమన్వయం

విద్యారంగంలో సంక్షోభం నివారణకు రాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ సూచన

బుడాపెస్ట్, జూన్ 9:

విద్యారంగంలో సంక్షోభం నివారణకు, సైన్యానికు, నైతిక శక్తికి మధ్య సమన్వయం తీసుకొని రావాలని రాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ నిన్న ఇక్కడ సూచించారు.

ప్రపంచ ప్రజలమధ్య మైత్రి సంబంధాలను పటిష్టం చేయడానికి భారత రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ చేసిన గణనీయమైన సేవలకు గుర్తింపుగా 333 సంవత్సరాల చరిత్రగల ఎటోస్ లోరాండ్ విశ్వవిద్యాలయం నిన్న డాక్టర్ జాకీర్‌హుస్సేన్‌కు రాజకీయ శాస్త్రాలలో గౌరవ డాక్టరేట్ బిరుదాన్ని బహుకరించింది.

హంగేరియన్ శాస్త్రాలలో ప్రత్యేకత గడించిన ఈ విశ్వవిద్యాలయం 1961 లో డాక్టర్ రాధాకృష్ణన్ భారత ఉపరాష్ట్రపతిగా హంగేరీని సందర్శించినప్పుడు కూడా ఇదే బిరుదును యిచ్చి సత్కరించింది.

ఈ విశ్వవిద్యాలయం యిలాంటి బిరుదులను యివ్వడం చాలా అరుదయిన విషయం.

డాక్టర్ జాకీర్‌హుస్సేన్ నిన్న ఉదయం అత్యున్నతమైన బిరుదాన్ని స్వీకరిస్తూ, ప్రస్తుతపు క్లిష్ట సమయంలో విద్యారంగం పాత్ర, బాధ్యతల విషయంలో విశ్వవిద్యాలయం అధికారుల సంఘం అభిప్రాయాలతో తాము పాలుపంచుకొంటున్నామన్నారు.

పర్దమాన దేశాలలో ఈ సంక్షోభస్వభావం ఎలాంటిదంటే, తమ విద్యా విధానాల తీవ్ర పునర్నిర్మాణ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే స్థోమతులు ఆ దేశాలకు లేకపోవడమని ఆయన చెప్పారు.

బుద్ధిజీవులకు, కాయకష్టం చేసేవారికి మధ్య సంప్రదాయసిద్ధంగా వస్తున్న తేడాను తగ్గించడానికి వీలుగా ఉత్పాదక కృషిని అన్ని రకాలయిన విద్యా కేంద్రంగా తయారు చేయవలసి వుందని ఆయన సూచించారు.

సంపన్న దేశాలలో విద్యా సంక్షోభం స్వరూపం వేరుగా వున్నదని ఆయన అన్నారు. ఆ దేశాలవారు తమ విద్యా విధానాన్ని పటిష్టమైన సైన్సు, సాంకేతిక శాస్త్రం ప్రతిపదికగా అధునికం చేశారని ఆయన చెప్పారు.

ఈ పద్ధతిలో ఎక్కడో ఒక చోట విద్య "ఆత్మ"వున్నట్లు కన్పిస్తోందని, పాత, కొత్త తరాల మధ్య వ్యత్యాసం పెరుగుతున్నట్లు కాగా వారి పరస్పర ప్రేమాభిమానాలు విశ్వాసం సన్నగిల్లుతున్నట్లు, తెలుసుకోడానికి దీనివల్ల వీలుతోందని ఆయన వివరించారు.

అధునిక సమాజం సంక్షేమం కోసం నిస్వార్థత నుపయోగిస్తున్న పరిజ్ఞానం పెరుగుతున్న మానసిక శక్తులను ప్రగాఢమైన సాంఘిక బాధ్యతలతోను నైతిక, ఆధ్యాత్మిక విలువల అవగాహనలోను మిళితం చేయవలసివుందని ఆయన చెప్పారు. యువతరంవారు తరచూ జీవితానికి ఒక అర్థాన్ని ఒక ప్రయోజనాన్ని కనుగొనడంలో విఫలురవుతున్నారని, ఈ లోపంలో కొన్ని పర్దమాన దేశాలలో కూడా కన్పిస్తున్నాయని ఆయన అన్నారు.

ఈ సమస్యలకు పరిష్కారంగా శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాల అనుసరణను సమాజంపట్ల ఒక రకమైన బాధ్యత పెంపొందించుకొనడంతోను, నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించుకొనడంతోను విద్యాసంబంధమైన ఉద్యమంలో విశ్వవ్యాప్తమైన సహకారానికి కార్యక్రమాన్ని రూపొందించుకొనడంతోను అనుబంధింపవలేయాలని ఆయన చెప్పారు.

రాజధానిలో కల్లోల బాధితులకు సహాయనిధి

సిటీ కాంగ్రెసు కృషి.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 9: నగరంలో ఇటీవలి పరిణామాలకు సంబంధించి దౌర్జన్య చర్యల వలన నష్టపడిన వారికి, సిటీ కాంగ్రెసు కమిటీద్వారా ఆర్థిక సహాయం చేకూరనున్నది.

సిటీ కాంగ్రెసు కమిటీ ఇందు నిమిత్తం ఒక సహాయ నిధిని ప్రారంభించింది. పరస్పరులయిన పౌరుల నుంచి, సంస్థల నుంచి విరాళాల సేకరణకు కృషి జరుగుతున్నది. సిటీ కాంగ్రెసు సంఘం స్వయంగా యీ నిధికి రు 5 వేలను విరాళంగా యిచ్చింది. సిటీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ విజ్ఞప్తిని పురస్కరించుకొని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వ్యక్తిగతంగా వెయ్యి రూపాయలు విరాళంగా యిచ్చారు.

ఆయా ప్రాంతాలలో ఎంత మేరకు నష్టం సంభవించినదీ లెక్క కట్టి ఆర్థిక సహాయం చేయవలసినది ఎంత వరకూ అనే విషయం నిర్ణయించేందుకు సిటీ కాంగ్రెసు నాలుగు ఉప సంఘాలను ఏర్పాటు చేసింది. ఉభయ పక్షాలలో సమరసభావం కల్గించేందుకు యీ ఉప సంఘాలు కృషి చేస్తాయి.

సహాయనిధికి దబ్బురూపేణా ఉదార విరాళాలు యివ్వవలసిందిగా ప్రజలకు వివిధ సంస్థలకు శ్రీ ఎర్రం సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. నాల్గు ఉప సంఘాలు శ్రీ టి. అంజయ్య, ఎమ్. ఎల్. ఏ., (కాచిగూడా, పబ్లిక్ బజార్, అంబర్‌పేట), శ్రీ సి. రాజలింగయ్య నగర కాంగ్రెసు కార్యదర్శి (యాకూత్‌పూరా, బహదూర్, దబీర్‌పూరా), శ్రీ బి. రాజు జోష్ (చందులగూడా, పలకపేట,) శ్రీ టి. సత్యనారాయణ (సైదాబాద్, ఈతిబజార్, రహమాన్‌బజార్, మాదన్నపేట, కుర్మాగూడా). ఈ నల్గురి అధ్యక్షతను ఏర్పాటు చేయబడినవి.

తరంపు భత్యం పెంపుదల నిర్ణయం

శ్రీ శ్యామసుందరరావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 9—జీవన వ్యయ సూచికలో అదనంగా 10 పాయింట్ల పెరుగుదలకు కరువుభత్యం చెల్లించటానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం, కేంద్ర రాష్ట్ర ఉద్యోగుల కరువుభత్యంతో సమానత సాధించటానికేకనుక కష్టంలేని ప్రయత్నంగా జరిగినదే నని రాష్ట్ర ఉద్యోగుల సంఘాలసంయుక్త కార్యవర్గ సమితి కన్వీనరు శ్రీ పి. శ్యామ సుందరరావు ఒక పత్రికా ప్రకటనలో వివరించారు.

కరువు భత్యం వాయిదా పద్ధతిపై చెల్లించే విధానం ప్రభుత్వం కొనసాగించడం శోచనీయమని పేర్కొన్న, ఇప్పుడు మంజూరు చేసిన కరువుభత్యం 1967 నవంబరునుంచీ రావలసివున్నదనీ ఇప్పటికే ఉద్యోగులకు బకాయిలు చెల్లించవలసి వున్నదనీ తమ ప్రకటనలో వివరించారు.

"సైనిక కూటమింకై భారత్ యత్నం"

ప్రధాని పర్యటనపై చైనా వ్యాఖ్య

హాంగ్‌కాంగ్, జూన్ 9: చైనాకు వ్యతిరేకంగా ఒక "సైనిక కూటమిని" ఏర్పాటు చేసుకునే ఉద్దేశంలో భారత ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఆస్ట్రేలియా మున్నగు దేశాలు పర్యటించారని చైనా ఆడిపోసింది. ప్రధాన మంత్రి పర్యటనపై చైనా అధికార వార్తా సంస్థ వ్యాఖ్యానంచేస్తూ, జవహర్‌లాల్ నెహ్రూ భారత దేశానికి విబంధ విధానం అంటూ ఒక ముసుగును ప్రసాదించారు కాని ఇప్పటి ప్రధాన్యం దాన్ని కూడా పక్కకు జరిపి బాహాటంగానే సైనిక కూటమి కలసి, ఒప్పందాలకు సిద్ధమవుతూంటి అని వ్యాఖ్యానించింది.

హస్తకళల పరిశ్రమ

ముడిపదార్థాల దిగుమతిపై ఆధారపడటంవలన చిక్కులు

హైదరాబాద్, జూన్ 9: ఎగుమతి చేయబడే హస్త కళా వస్తువులలో 68 శాతం ప్రధానంగా, లేక కేవలం దిగుమతి అయిన ముడివస్తువులపై ఆధారపడేవని అఖిలభారత చేతి వృత్తుల బోర్డు వెల్లడించిన వివరాల ద్వారా తెలుస్తున్నది. 1965—66 లో రు. 18.94 కోట్లు విలువైన చేతి వస్తువులు దిగుమతి చేసుకున్న ముడి వస్తువులు ఆధారంగా తయారైనవి. రు. 8.3 కోట్లు విలువైన చేతి వస్తువులు స్వదేశీ ముడి పదార్థాలతో తయారైనవి. వజ్రాలు, నకిలీ వజ్రాలతో తయారయే చేతి వస్తువులు ఎక్కువగా ఎగుమతి అయినవి. రూపాయి విలువ తగ్గింపు అనంతరం ఇందుకోసం దిగుమతి చేసుకోబడిన ముడివస్తువుల విలువ రు. 4.26 కోట్లు ఉంటుందని అంచనా వేయబడింది.

దిగుమతి ముడి వస్తువులపై ఈ చేతి వస్తువుల తయారీ ఆధారపడి ఉండడం వలన రూపాయి విలువ తగ్గింపు అనంతరం పరిస్థితి ఎక్కువ సమస్యలను తెచ్చిపెట్టింది. పూర్తిగా దిగుమతి చేసుకునే ముడి పదార్థాలపై తయారుచేసే హస్త కళా వస్తువుల ఉత్పత్తి, ఖర్చు 45 నుంచి 50 శాతం పెరిగింది. అధ్యయన భవిష్యత్తులో, చేతి వస్తువుల ఉత్పత్తినికాని, ఎగుమతులను కాని పెంచే లక్ష్యాలు లేవు.

ఈ సంవత్సరం, రు. 46.33 కోట్లు ఎగుమతి లక్ష్యం సాధించటం జరుగుతుందని బోర్డు విశ్వసిస్తున్నది.

వాయిదా పద్ధతిన ట్రాన్సిస్టర్లు



ప్రతిష్టాత్మకం, మనంలో స్వంతపరిచే ప్రఖ్యాత కొత్తమోడల్ "డేవినల్" ట్రాన్సిస్టర్ 3 బ్యాండ్, ఆల్ వేవ్స్ (లాంగ్ షార్ట్ రేంజ్) రు. 10/ వాయిదా పద్ధతిలో అందించబడుతుంది. వివరాలకు

Jagson Agencies (APM-25)
P. B. 1212, Delhi—6.

పుస్తకములు

5 పుస్తకములు సెట్టు రు. 5—50 (1) కోకోశాస్త్రం (2) మహాగతి (3) చుంబన పద్ధతులు (4) 84 ఆసనములు (5) రతిశాస్త్ర పటాలు అల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/—. పోస్టేజి, ప్యాకింగు అదనం. ఇండియాలో వ్రాయండి.

SULEKHA TRADERS,
(WAT-7) Beat No. 13, Aligarh.

పుష్కలంగా పంటలను పండించుకోండి



వర్తింగ్‌టన్ సింప్సన్
సైడ్ DM మోడల్ కొత్త పంపులతో
పంపులతో

BEACON
కడప్పుడేవుడువాడు:
జెస్ట్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
13/15, జర్మాటిక్ రోడ్, మద్రాసు.
(పంపు హెడ్డర్లు: మద్రాసు & బెంగుళూరు)
ఆంధ్ర ప్రదేశ్‌లో మా బ్రాంచులు:
27.28.24, గోపాల్ రెడ్డి రోడ్ నరసన్ పేట, విజయవాడ-2
18/124, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్
కైలాస కోట్ల, పోర్టు స్ట్రీట్, విశాఖపట్టణం

హాండ్ లూమ్ హౌస్
ప్రత్యేక రిబేట్

11.6.68 తేదీవరకు పొడిగించబడింది
శిల్కు మరియు నూలు వస్త్రము అన్నింటి మీద ఇచ్చుచున్నారు.
హాండ్ లూమ్ హౌస్
9, రతన్ బజార్, మద్రాసు-3.
9-6-68 తేదీ ఆదివారంకూడా షాపు తెరచి వుంచబడును.
fds/hh/ty

GOODYEAR
గుడ్ ఇయర్ ట్రక్ టైరులు
ఎంతో బలిష్ఠమైనవి!



ఉక్కుకంటే దిట్టంగా వుండే 3T కార్డు కాబట్టే!

3T కార్డు బాడీతో ఏర్పాటైన ప్రతి గుడ్‌ఇయర్ ట్రక్ టైరు
★ దూర ప్రయాణాలవల్లకల్గే వేడిని కల్గించదు
★ అపాయకరమైన కుదుపులవల్ల కల్గే షాకులను కల్గించదు.
★ బాగా పనిచేయటంవల్లకల్గే బలహీనతను తట్టుకుంటుంది
★ ఎక్కువ రిట్రేడ్‌లు చేయవచ్చు.
★ చివరికి మొత్తంమీద ఖర్చులు తక్కువ.

GOODYEAR
భద్రతను అభిలషించే కంపెనీ-ఇండియాలో 1922 నుండి

యూనిట్లలో పెట్టుబడి మంచిది
యూనిట్లలో
పునః పెట్టుబడి
మరీ
మంచిది!

పునః పెట్టుబడి పథకం గురించి హోల్డర్లకు, నిర్దిష్టమైన దరఖాస్తుఫారములకు మీ పేరు వ్రాయండి

పునః పెట్టుబడి పథకంలో చేరండి. యూనిట్ల మంచి వస్తే ఆదాయంతో సంవత్సరమంతటిలో తక్కువ ధరకు మరిన్ని యూనిట్లను కొనండి. యూనిట్ హోల్డర్లకు పునః పెట్టుబడి ప్రత్యేకమైన హక్కు. ఆలస్యపడక తక్షణమే పథకపత్రాన్ని పొందండి. నిర్దిష్టమైన ఫారములో జూన్ 30 వ తారీఖులోపుగా దరఖాస్తు పెట్టండి. లాభదాయకమైన పరిశ్రమను యూనిట్లను మీ స్వంతం చేసుకోండి.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా
బొంబాయి • ఢిల్లీ • కలకత్తా • మద్రాసు

సుఖవ్యాధుల నిర్మూలనకు పెద్దయెత్తున కృషి

హైదరాబాద్ గోష్ఠిలో వక్తల సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్9—దేశంలో అందోళనకరమైన పరిమాణాలలో వున్న సుఖ వ్యాధులను అరికట్టడానికి పెద్దయెత్తున కృషిచేయవలసిన అవసరం వున్నదని సుఖవ్యాధులనివారణకు అనుసరించవలసిన బహుముఖ విధానంపై నిన్న ఇక్కడ ప్రారంభమైన గోష్ఠిలో పాల్గొన్న పలువురు వక్తలు పేర్కొని చెప్పారు.

నైతిక, సాంఘిక, సరిత్రత సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ ఈ గోష్ఠిని గాంధి వైద్య కళాశాలలో ఏర్పాటు చేసింది.

కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి (డా) పుష్పలీలామహా గోష్ఠిని ప్రారంభిస్తూ ప్రస్తుత సమస్య పరిష్కారానికి వివాహేతర సంబంధమైన సంబంధాలను సమూలంగా అణచి వుండాలని సూచించారు.

కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణ శాఖ ఉప మంత్రి శ్రీ టి. వి. మూర్తి ప్రసంగిస్తూ మలేరియా అర్వాత సమస్యను పరిష్కరించుకున్న ముఖ్య సమస్య సుఖ వ్యాధుల సమస్యే అన్నారు. నార్వే ప్రజారోగ్య శాఖలో సుఖవ్యాధుల నిర్మూలనకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని ఆయన ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని ఒక చిన్నపట్టణంలో ప్రతి మూడో వ్యక్తికి సుఖ వ్యాధి వున్నదని, సమూలా సర్వే వెల్లడిచేసిందన్నారు. ఈ వ్యాధుల నిర్మూలనకు పెద్ద ఎత్తున కృషి జరగాల్సిందన్నారు.

శ్రీమతి గవర్నర్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇతర సాంఘిక వ్యాధులన్నింటిలో, సుఖ వ్యాధులను కూడా సాంఘికంగా కంట్రోలు చేయదగినవన్నారు.

ఈ వ్యాధులను నివారించడం కారణం నిర్లక్ష్యం లేకుండా సుఖాలాలసత్వం సడలిపోవడం అయి వుండవచ్చునని ఆమె అన్నారు. ఆర్థిక పరిస్థితులు, పరి అయిన గృహవసతులు లేక పోవడం (ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో) ఈ వ్యాధులు వ్యాపించడానికి దోహదమవుతున్నవన్నారు.

శ్రీ బి. ఎస్. మూర్తి మాట్లాడుతూ ఇటీవల నాలుగు మెట్రోపాలిటన్ నగరాలలో జరిపిన సర్వే మూలంగా యుక్త వయస్సులో వున్నవారి లోనే ఎక్కువ మందికి ఈ వ్యాధులు వున్నట్లు తేలిందన్నారు. కుటుంబ నియంత్రణ కేంద్రాలలో ఈ వ్యాధుల నివారణపై సలహాలు ఇవ్వడానికి ఏర్పాట్లు చేయాలన్నారు.

సుఖ వ్యాధుల సమస్య సాంఘికమైనదే కాదని, నైతికమైనదికాదని, వైద్య సంబంధమైనదికాదని, అది పూర్తిగా ఆర్థిక సంబంధమైనదని శ్రీ పి. వి. నరసింహారావు అన్నారు.

రాష్ట్రంలోని ఒక మారుమూల గ్రామంలో సంటేమందా సుఖ వ్యాధులు పెరుకొని నిలువక కొద్దిమంది "అద్భుతమైన అబోతులు" వుంటారని వారికి అధికారం దక్కి వుండడం ఎన్ని చిలా మంది స్త్రీలను వారి కబంధ హస్తాలనుంచి తప్పించుకొని పోకుండా చుట్టుకుని, దీనిలో వ్యాధులు వ్యాపించుతున్నాయని ఆయన అన్నారు.

ప్రస్తుత సమస్యను సమాజంలో వున్న ఆర్థిక వ్యత్యాసాలను తొలగించడం ఒక్కటే సరియయిన పరిష్కారమన్నారు. స్వచ్ఛందంగా కేసు అన్ని మాటలు కల్పితమేనని, సుఖవ్యాధుల నిర్మూలన జరగాలంటే వ్యభిచార పద్ధతులను నిర్మూలించాలని ఆయన చెప్పారు.

అంతకు ముందు శ్రీమతి డేవిడ్ లు మాట్లాడుతూ (సంఘం అధ్యక్షురాలు) స్వాగతం పలికారు. కార్యదర్శి డాక్టర్ శ్రీమతి ఎస్. ఆనంద్ గోష్ఠి ఆశయాలను వివరించారు. శ్రీ ఎం. జి. పటాల్కర్ వందన సమర్పణచేశారు.

శ్రీ డి. ఆర్. గాడ్గిల్

న్యూఢిల్లీ, జూన్ 9: ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ డి. ఆర్. గాడ్గిల్ జూన్ 16 వ తేదీన కేరళలో పర్యటనకు వెడతారు. జూన్ 19 వ తేదీన కేరళ పర్యటన ముగించుకొని బొంబాయి చేరతారు.

మూలశంకకు
త్వరగా
సమర్థమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-నష్టపడకండి
ఉపయోగపడేది!

మీ ఆరోగ్యానికి భంగ ఉంటా? తీవ్రంగా దురద ఉందా? మంటతో నెత్తురు పడుతుందా? ఆ మొండిమైన చికిత్స ఎంతమాత్రము కాలహరణక్షేయపడ్డ! ఉపేక్షిస్తే తీవ్రమైన వత్తిడులకు దారితీసి-శస్త్ర చికిత్స తప్పనివరి అవుతుంది. పక్షాలంలో హెడన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన ఔషధము మూలశంకకు విశేషము. 108. దేశాలలో వైద్యులందరూ శిఫారసు చేస్తున్నారు. హెడన్‌సాతో క్రమంగా గుణమిచ్చి బాధను దురదను శమింపచేస్తుంది-విశేషము ఎంతమాత్రము తప్పనవసరము కాదు. హెడన్‌సాతో ఉండే అమోఘమైన గుణములు సామర్థ్యంగా గుణాన్ని కలిగించి రక్త శంకలను ముకుళింపచేసి ఆరోగ్యకరమైన తిమ్మ రంధ్రాల ప్రవృద్ధికి సహకరిస్తుంది. గమనించండి. మూలశంకలకు సకాలంలో హెడన్‌సాతో చికిత్స చేసుకుంటే మీకు శస్త్ర చికిత్స అవసరం ముందుకు!

హెడన్‌సాలో మత్తును కల్గించే మందులు కలిగియే లేవు.

ఉచిత ఆర్థిక మార్గాలకు అనుగుణంగా ఆసుపత్రులలో మీరే తయారు చేసుకునవచ్చును.

ది డాలర్ కంపెనీ
337, తంబుచెట్టి స్ట్రీట్
మద్రాసు-1.

మీకు కావలసిన మెడిసిన్ అందరివద్ద లభిస్తుంది

B3-DOL-27G

దినఫలం

సూతన వ్యవహారాలకు : జూన్ 10 సోమవారం—తిథి మంచిదికాదు.ఉదయం గం.10.7 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు. 11 మంగళవారం— తిథి మంచిది కాదు. తరువాత మంచిది.

ప్రయాణాలకు: జూన్ 10 సోమవారం—తిథి మంచిదికాదు. ఉదయంగం.10.7 వరకు నక్షత్రం మంచిది (మానసయోగం మంచిది) తరువాత సామాన్యం (పద్మయోగం మంచిది) 11 మంగళవారం— తిథి మంచిది. ఉదయం గం.7.9 వరకు నక్షత్రం సామాన్యం (ముద్గయోగం మంచిదికాదు) తరువాత మంచిది) (పత్రయోగం మంచిది)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం : జూన్ 10 ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో ఆదాయం బాగానే ఉంటుంది కాని కార్యసాధన కోసం అప్పుడప్పుడు మీ అభిప్రాయాలకు వ్యతిరేకంగా వ్యవహరించవలసి వస్తుంది. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికివస్తుంది. సామరస్యంతో కూడిన వ్యవహారాలు మీకు మీద లాభిస్తాయి. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఆరోగ్యంబాగానే ఉంటుంది.కుటుంబ సంతోషం లభిస్తుంది. తీర్థయాత్రలు చేస్తారు. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

10_6_1968 సోమవారం
శక సం. 1890 జ్యేష్ఠ మాసం 20

మేషం

లాభం రావలసిన వ్యవహారాల్లో నేనిష్టం వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. సామరస్యముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం తగదు. ఆందోళన పడుతుంది. భరణీ నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

వృషభం

ఫలితం మాట ఎలాగ ఉన్నా, ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. అలంకార వస్తువులు కొంటారు. కృత్తికా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

ప్రయత్నించిన పనులకు ఆటంకాలు రావడం, అనుకోని వ్యవహారాలు నెరవేరడమనే సంఘటనలు జరుగుతాయి. ప్రయాణాలలో శ్రమ కలుగుతుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. పునర్వసూ నక్షత్రజాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సామరస్యముతో కూడిన వ్యవహారాలు లాభించ గలవు.మీరు విషయాలను తెల్సుకొంటారు. ఆశ్లేషానక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

సింహం

మీరు ఎంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. వృత్తిలో శ్రమ మీద అనుకూలతను సాధించగలరు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. పుబ్బా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కన్య

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. ఉత్తరానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తులా

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. స్వాతీనక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

వృశ్చికం

మీకు ముందు లాభించ గల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించ గలరు. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. జ్యేష్ఠా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

ధనుస్సు

కొంత మంది వ్యక్తులు మిమ్మల్నినమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. పూర్వాషాఢా నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది

మకరం

మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు యీ దినం పూర్తి చేయడం మంచిది. సామరస్యముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం

వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి. వ్యాపారంలో మాతనావకాశాలు లభిస్తాయి. ధనిష్ఠా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం

వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రేవతీ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

— మ

ఖమ్మం జిల్లా పరిషత్తు సమావేశంలో జూన్ 1 వ తేదీన గుర్తులు శ్రీ ఖండూభాయి దేశాయి ప్రసంగించినప్పుడు [illegible]

"శుభసూచకం"

డి. ఎ. పెంపుదలపై

ఎన్. జి. ఓల సంఘం హర్షం

హైదరాబాద్, జూన్ 8: రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరవు భత్యం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం "శుభసూచకం"అని ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ.ల సంఘం నేడొక ప్రకటనలో హర్షం తెలిపింది.

కాని పెంచిన డి.ఎ.లో సగభాగం ప్రావిడెంటుఫండు ఖాతాలో జమచేయబడుతుందని ప్రభుత్వం చేసిన ప్రకటన పట్ల ఉద్యోగులను నిరాశ పరచిందని, పెరుగుతున్న ధరల పరిస్థితిలో ప్రభుత్వ చర్య ఉద్యోగులను ఎట్టి వెసులుబాటు కలిగించదని ఎన్. జి. ఓ.ల సంఘం కార్యదర్శి అభిప్రాయ పడ్డారు.

రాష్ట్ర సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం కూడా ఒక ప్రకటన చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం గైకొన్న నిర్ణయం హర్షదాయకమైనదేనని, కాని మొత్తం డి.ఎ.ను నగదు రూపంలో ఇచ్చినట్లయితే ఉద్యోగులు మరింతగా సంతోషించేవారని పేర్కొన్నది.

కేరళలో బియ్యం పథకం పెంపుదల

సబ్సిడీ రాష్ట్రప్రభుత్వంపై అదనపుభారం ఉండనిస్థితి

త్రివేంద్రం, జూన్ 9: కేరళలో బియ్యం రేషన్‌ను తలసరిన రోజుకు 120 గ్రాముల నుంచి 160 గ్రాములకు జూన్ 23 నుంచి పెంచాలని ప్రభుత్వం చేసిన నిర్ణయం పర్యవసానంగా సబ్సిడీ రూపంలో రాష్ట్రప్రభుత్వం అదనపు భారం వహించవలసిన అవసరం కలుగదని ఆహారమంత్రి శ్రీమతి కె. ఆర్. గౌరి చెప్పారు.

రోజుకు తలసరిన ఆరు అవున్సులబియ్యం పంపిణీ చేసే ప్రాతిపదికపైనే బడ్జెట్‌లో ఆహార సబ్సిడీకోసం పదహారు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని ఆమె తెలిపారు.

ముతకరకం బియ్యం ధరను కేంద్ర ప్రభుత్వం పెంచింది. ఈ అదనపు మొత్తాన్ని తానే భరించాలని వినియోగదారులపై రుద్దరాదని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

పాతూరి వెంకటేశ్వర్లు మృతి

విశాఖపట్టణము, జూన్ 9 : శ్రీ పాతూరి వెంకటేశ్వరులు (కోరమాండల్ పెర్టిలైజరు కంపెనీలో) నీటి సరఫరా తనికీ చేస్తూ నిన్న ఉదయం కాలుజారి నీటి గాంకులో పడ్డారు. తరువాత మరణించారు.

వీరి తండ్రి—శ్రీ శేషగిరిగారు ఆంధ్ర విశ్వకళా పరిషత్తు రిజిస్ట్రారు క్రిందటి సంవత్సరము అకాలమరణమునకు గురి అయినారు. (స్వ. వి)

పాకిస్తాన్ రక్షణ బడ్జెట్‌లో పెంపు

—ఆర్థిక మంత్రి ప్రకటన

కరాచీ, జూన్ 9: పాకిస్తాన్ తన రక్షణ బడ్జెట్‌ను ఎక్కువచేయాలని నిర్ణయించింది.

పార్లమెంటులో యీ విషయాన్ని 1968—69 బడ్జెట్‌ను సమర్పిస్తూ ఆర్థికమంత్రి శ్రీ ఎస్. ఎస్ ఉస్మానీ ప్రకటించారు. ఇందుకు కారణంగా ఆయన భారత్ తమ రక్షణ వ్యయాన్ని ఎక్కువగా పెంచడమేనని కూడా పేర్కొన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు. పోయినేడాది ఆ క్రితంసంవత్సరంకన్నా 24 శాతం రక్షణ వ్యయాన్ని మేము తగ్గించాము. భారత్ కూడా యీ మంచికి బదులుగా తన రక్షణ వ్యయం తగ్గించుకుంటుందేమోనని భావించాము కాని వారి రక్షణ వ్యయం మున్నెన్నడూ లేనంతగా పెంచివేశారు.

భారతదేశం సైనిక బలత్రం వల్ల యీ ఉపఖండంలో సైనిక సమానత్వం దెబ్బతినే దశ వచ్చింది. కనుక యీ ప్రాంతపు సుస్థిరతకోసమే మమం రక్షణబడ్జెట్‌ను పెంచుతున్నాం. ఈ ఏడాది పాక్ బడ్జెట్ 2450 మిలియన్ రూపాయలు. గతంలోన్నా యిది 2230 మిలియన్‌రూపాయలు కన్న యిది చాలా ఎక్కువ.

—:o:—

పోల్కా దుస్తులు ధరించిన బాలిక

లాస్ ఏంజల్స్ షెరీఫ్ ముందు స్వయంగా హాజరు

లాస్‌ఏంజల్స్, జూన్ 8—రాబర్ట్ కెనెడి హత్య సందర్భంగా పోలీసులు పోల్కా దుస్తులు ధరించిన బాలికకోసం అన్వేషిస్తున్నారు. ఈ సందర్భంగా నిన్న ఒక బాలిక లాస్ ఏంజల్స్ షరీఫ్ కార్యాలయానికితనకుతానుగా హాజరైంది. తాను వెదుకుతున్న బాలిక ఈ అమ్మాయే కావచ్చునని పోలీసులు నిర్ధారిస్తున్నారు.

కెనెడిపై కాల్పులు జరిగిన అనంతరం బిగువైన దుస్తులు ధరించిన ఒక స్త్రీ హోటల్‌నుంచి పారిపోయిందంటూ ఆ స్త్రీని గురించి చేసిన వర్ణనతో, ఇప్పుడు షరీఫ్ కార్యాలయానికి వచ్చిన బాలిక పోలికలు సరిపోయాయని షరీఫ్ పిటెస్ అన్నారు.

అయితే తాను పూర్తిగా సంతృప్తి చెందలేదని, పరిశోధన కొనసాగగలదని ఆయన చెప్పారు.

తాను కెనెడి మద్దతుదారునని, సిర్హాన్‌తో తనకు ఎలాంటి సంబంధంలేదని షరీఫ్ కార్యాలయానికి హాజరైన కుమారి ప్యూమర్ పత్రికా విలేకరులతో చెప్పారు.

ఒక దశలో తాను సిర్హాన్ ప్రక్కన నిలబడడం జరిగిందని, అప్పుడతడు ఒక్కడే వున్నాడని ఆమె తెలిపింది.

కాల్పులు జరిగిన రాత్రి చుక్కలు వున్న బిగుతు అయిన దుస్తులనుగాక ఆకుపచ్చని సూటుపై పోల్కా చుక్కల సిల్కు వస్త్రాన్ని ధరించానని ఆమె చెప్పారు. పోలీసులు కోరుతున్న అమ్మాయి తరహాదో అన్న భావంతో షరీఫ్ కార్యాలయానికి రావడంతో కొంత ఆలస్యం చేశానని ఆమె చెప్పింది. నేను కెనెడినికార్చాను అని తాను అనలేదని ఆమె ఖండించింది.

కాల్పులు జరగగానే తనకు హిస్టీరియా వచ్చినంత పని అయిందని, తన ప్రక్కనే వున్న అబ్బాయి కాల్పులు జరపడంతో తాను భయపడి పారిపోతుండగా దారిలో ఒకరు ఆపి ఏమి జరిగిందని అడిగారని దానితో కెనెడి కాల్పబడ్డాడు అని చెప్పానని ఆమె వివరించింది.

—:o:—

అక్బర్ హోటల్ ఏర్పాటు విరమణ

న్యూఢిల్లీ, జూన్ 8: నగరంలోని ఢిల్లీ హోటల్ ప్రక్కనే అక్బర్ హోటల్‌ను నిర్మించాలన్న ప్రతిపాదనను కేంద్రప్రభుత్వం విరమించుకున్నది.

అశోక్ హోటల్‌లోనే ప్రయాణికుల రద్దీ తక్కువగా ఉండగా, మరొక హోటల్‌ను నిర్మించటం అవసరమని ప్రణాళికా సంఘం యీ ప్రతిపాదనను తిరస్కరించినట్లు కేంద్ర గృహ నిర్మాణశాఖ సహాయమంత్రి శ్రీ బి. నాథరావు నేడు నిలేశుల ఇష్టాగోష్ఠి సమావేశంలో తెలిపారు.

'కెనెడీ హత్యకు అసలు కారణం"

వార్సా, జూన్ 8 : సెనెటర్ రాబర్ట్ కెనెడిని 5వ తేదీనాడు అమానుషంగా చంపివేయడానికి అసలు కారణం వేరే ఉంది అని ఒక పోలిష్ రచయిత అభిప్రాయపడుతున్నారు. రాబర్ట్ కెనెడి అధ్యక్ష పదవి సోటీలు ముమ్మరంగా జరావాష్ట్ర ఉంటే ఉన్నప్పుడు—దలా 5కో 1963 నవంబర్ జూన్ ఎఫ్. కెనెడిని ఎవరు ఎందుకు చంపివేయవలసి వచ్చిందో అనుటపెట్టగలడనే భయం చేతనే ఈ దారుణ హత్య జరిగిందని ఈ రచయిత అభిప్రాయపడుతున్నారు. ఈ రచయిత "వారెన్ కమిషన్" నివేదిక ఆధారంగా కూడ ఒక నాటకాన్నికూడా వ్రాశారు.

ఆయన "ఈ తుపాకీ గుండ్లు రాబర్ట్ కెనెడి నుదుట మునుపే వ్రాసి ఉన్నాయి.... అందుకు కారణం లతను, తన సోదరుని హత్యా రహస్యాన్ని సమయం వచ్చినప్పుడు బయటపెట్టి ఎజాయుధంలా ప్రత్యర్థులపై దెబ్బ తీయనున్నాడు. అంతేకాని ఇంత అమానుషంగా రాజకీయ హత్య చేయవలసినంతటి రాజకీయ స్వాయత్తత ఇంకా అందుకోలేదు. నేరుగా రాబర్ట్ కెనెడి ఉనికి పరిపాలనల్లోగల ప్రత్యర్థి వర్గానికి అంత ప్రమాదకరం కాదు" వా ఉద్దేశ్యంలో రాబర్ట్‌కెనెడి కెనెడి హత్యా రహస్యాన్ని అందు వెనుకగల కుట్రను ప్రపంచానికితెలియజేయకుండావున్నాడు ఉండుదు" అని ఈ రచయిత అన్నారు.

రాబర్ట్ కెనెడి సాహసజీవితం

లాస్‌ఏంజల్స్, జూన్ 8 : సెనెటర్ రాబర్ట్ కెనెడి హంతకుని తుపాకి గుండుకు గురికావడానికి కొద్ది గంటల ముందు, 12 సంవత్సరాల వయస్సుగల తన కుమారుడు నీటిలో మునిగిపోకుండా రక్షించారని, కెనెడి కుటుంబానికి స్నేహితుడు, కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ సిస్టమ్ విలేఖరియైన శ్రీ రోజర్ నవసుడ్ చెప్పారు.

ఈ సంఘటన జరిగినప్పుడు ఆయన శ్రీ కెనెడి మాలిబులీచ్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు.

రాబర్ట్‌కెనెడి కుమారుడు డేవిడ్‌సముద్రంలో ఈత కొడుతూ, నీటి సెగానికి కొట్టుకుపోయి కొద్ది దూరంలో మునిగిపోబోగా రాబర్ట్ కెనెడి వెంటనే నీటిలో దూకి కుమారుని రక్షించారు. ఆ తర్వాత ఆ కుర్రవాడు తన తండ్రి ఎన్నిక విజయోత్సాహంలో తండ్రితోపాటు పాల్గొన్నాడు. తన ప్రచారోద్యమంలో తన కొడుకు సహాయపడుతున్నట్లు కెనెడి ప్రకటించారు.

కొద్ది వారాల క్రిందట డేవిడ్ సరోకు రవానితో కలిసి వాషింగ్టన్ నెలలు తమ ఇంటి సమీపాన ఒక కారుపై రాళ్లు గుప్పగా రాబర్ట్ కెనెడి అందుకు క్షమాపణ చెప్పుకున్నారు.

గోవా ఎఐసిసిలో మద్య నిషేధంపై చర్చ

న్యూఢిల్లీ, జూన్ 8: సెప్టెంబరు అఖరులో గాని, అక్టోబరు ఆరంభంలో గాని గోవాలో జరుగబోయే ఏ.ఐ.సి.సి. సమావేశంలో దేశంలోగల మద్యనిషేధం విధానాన్ని చర్చించగలదని భావిస్తున్నారు.

సమస్యలను చర్చించడానికి ఏ. ఐ. సి.సి. ప్రత్యేక సమావేశం జరుగాలని నూరు మంది సభ్యులు నోటీసులు పంపారు.

సభ్యులు అభిప్రాయాన్ని ఏ. ఐ. సి.సి. మన్నిస్తుందని రెండు నెలలుగా ఏర్పాటు చేయడం అంతతేలికయిన పని కాదని కాంగ్రెస్ విధాన కార్యదర్శి శ్రీ సాదిక్‌అలీ తెలిపారు. అట్లే ఏ. ఐ. సి.సి. సమావేశంలో మద్యనిషేధం విధానాన్ని చర్చించడానికి వారికి అవ్యవధానం ఉండదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

—:o:—

భారతీయ ఎంబసీదా గల నోట్లు చైనా [illegible] ప్రదర్శన

ముజఫర్ పూర్, జూన్ 8: చైనాలో ముద్రించబడుతున్నట్లు అనుమానించబడుతున్న భారతీయ కరెన్సీ నోట్లు నేపాల్‌లోని జానక్ పూర్ ప్రాంతంలో స్వాధీనపరచబడినవని ముజఫర్ పూర్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. అహమ్మద్ నేడిక్కడ తెలియజేశారు.

ఈ వొంగనోట్లు భారత్‌లో మార్కెట్‌లో పెట్టడానికి ఉద్దేశించినవని నేపాల్‌లోని ఒక సీనియర్ పోలీసు అధికారి ద్వారా తనకు పై సమాచారం అందినదని, భారతీయ సరిహద్దు పోలీసులను అప్రమత్తంగావుండవలసిందని ఆయన చెప్పారు.

—:o:—

జేమ్స్ ఎర్ల్ రే అరెస్టు

లూథర్ కింగ్‌ను హత్య చేసిన వ్యక్తి

వాషింగ్టన్, జూన్ 8: అమెరికా నిగ్రో నాయకుడు డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ హత్యలో ముఖ్య అనుమానితుడైన జేమ్స్ ఎర్ల్ రేను లండన్‌లో అదుపులోకి తీసుకున్నారు అని అటార్నీ జనరల్ రామ్‌క్లార్క్ నేడిక్కడ ప్రకటించారు.

ఎర్ల్ రేను నేటి ఉదయం లండన్‌లో స్కాట్లాండ్ యార్డ్ పోలీసు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. లండన్ పోలీసుస్టేషన్‌లో గట్టి కాపలా [illegible] నిర్బంధంలో ఉంచారు.

మార్టిన్‌లూథర్‌కింగ్ హత్య జరిగిన తరువాత కింగ్‌ను హత్యచేసిన వ్యక్తి పేరు స్వీకరించాడని ఎఫ్. బి. ఐ తొలుత ప్రకటించింది. కాని హంతకుని అసలు పేరు అని కొద్దిసేపటి తరువాత వెల్లడైంది.

హత్య నేరమొప్పుకొన్న జేమ్స్ ఎర్ల్ రే (40 సంవత్సరాలు) కోసం గాలిస్తున్నామని ఎఫ్. బి. ఐ. ప్రకటించింది. ఎర్ల్ రే, రామన్ జార్జి స్టీవెన్స్ అనే పేరుతో ప్రయాణంచేస్తున్నాడని ఈ పేరుతో రెండు కెనడా పాస్‌పోర్టులు అతడివద్ద కలవని ఎఫ్. బి. ఐ. డైరెక్టర్ శ్రీ ఎడ్గార్ హూవర్ చెప్పారు. కింగ్ హత్య జరిగినప్పటినుంచి అతని కోసం ప్రపంచ వ్యాప్తంగా గాలింపు కొనసాగుతున్నదని ఆయన తెలిపారు.

ఎఫ్. బి. ఐ. అందజేసిన సమాచారాన్ని ఆధారం చేసుకుని స్కాట్లాండ్‌యార్డ్ పోలీసులు రేను అరెస్టు చేశారని ఆయన తెలిపారు.

బిటోస్ వరుసల కార్యాలయం మీదుగా రే ప్రయాణం చేస్తున్నాడని, అతడు బ్రసెల్స్ (బెల్జియం)కు విమానంలో వెళ్లడానికి ప్రయత్నిస్తున్నాడని ఆ సమయంలో పోలీసులు వెళ్లి అతడిని అరెస్టు చేశారని అతడివద్ద పూర్తిగా లోడ్ చేయబడిన పిస్టల్ కలదని ఎఫ్. బి. ఐ. డైరెక్టర్ తన ప్రకటనలో తెలిపారు.

ఎఫ్. బి. ఐ. చరిత్రలోనే అంతర్జాతీయంగా ఇంత పెద్దయెత్తున హంతకుని కోసం గాలింపు ఎన్నడూ జరుగలేదని, రెండు మాసాలుగా అరు వేలమంది ఎఫ్. బి. ఐ. సిబ్బంది, లెక్కకు మిక్కిలిగా అమెరికా పోలీసులు, సుమారు నూరు దేశాలకు చెందిన పోలీసులు జేమ్స్ ఎర్ల్ రే కోసం గాలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇతడు మిస్సౌరీ నివాసి అని, సైన్యంలో చేరడానికి 17 వ ఏట ఇల్లువదలి వెళ్లాడని, ఉద్యోగ కాలపరిమితి ముగియగానే ఏమదరై వస్తాడని భావిస్తారు.

శాంతియుత పద్ధతులద్వారా రాష్ట్రాలు కేంద్రంపై ఒత్తిడి

దౌర్జన్యానికి పాల్పడరాదని కేంద్ర రవాణా మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి రావు విజ్ఞప్తి

మద్రాసు, జూన్ 8 : రాష్ట్రాలు తమ కోరికల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేసేటప్పుడు దవర్జన్యపూరిత కార్యకలాపాలకు పాల్పడరాదని కేంద్ర రవాణాశాఖమంత్రి డాక్టర్ వి.కె.ఆర్.వి. రావు విన్న ఇక్కడ విజ్ఞప్తిచేశారు.

ఫెడరల్ వ్యవస్థలో, రాష్ట్రాలు, తమ హక్కులను కేంద్రానికి తెలియజెప్పడం అవసరమని ఆయన అన్నారు. కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య విభేదాలు గాంధేయమైన అహింసా విధానం, అన్ని పక్షాల అవగాహన ప్రాతిపదికగా పరిష్కరింపబడాలని ఆయన చెప్పారు.

మనం ప్రజాస్వామికమైన పెరుగుదల ప్రారంభ దశలో ఉన్నామని, మనం హింసాయుతంగా వ్యవహరించబోలమని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రాల అవసరాలు తీర్చే బాధ్యత కేంద్రానికి ఉన్నదని, అందువల్ల రాష్ట్రాల నుంచి ప్రతిపాదన రాకముందే కేంద్రం తనంతే తానుగా చొరవ తీసుకుని వ్యవహరించాలనీ ఆయన చెప్పారు.

'మాటలను దవర్జన్యంతో బలవర్చే దోరణి పెరుగుతుండడంపట్ల ఆయన నిరసన తెలిపారు.

మద్రాసు సొర్టుటస్ అనుబంధ నిర్వాహక కార్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ప్రభుత్వ సంస్థలు ప్రారంభ దశలో ఉన్నప్పుడు బ్రహ్మాండమైన ఖర్చులో నిర్వాహక భవనాలను నిర్మించే అవకాశాన్ని నిలిపివేస్తూ, సమర్థమైన నిర్వహణతో లాభాలు ఆర్జించి ఆ డబ్బుతో ఈ భవనాలను నిర్మించాలని ఆయన సూచించారు.

ప్రారంభోత్సవానికి అధ్యక్షతవహించిన మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై మాట్లాడుతూ, దేశంలో ఒక భాగం అభివృద్ధి చెందకపోతే,నష్టం అ ఒక్క ప్రాంతానికే గాక, ఈ జాతి అంతటికీ కలుగుతుందని పేర్కొన్నారు. అభివృద్ధికోసం కోరికలను అగు విధంగా తీర్చాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

మద్రాసు పోర్ట్‌ట్రస్ట్ అధ్యక్షులు శ్రీ వి. కార్తికాయన్ సదస్యులకు స్వాగతం పలుకుతూ ఎనిమిది కోట్ల రూపాయల ఖర్చుతో మద్రాసు హార్బర్‌లో ఒక చమురు నౌక అభివృద్ధి చేయబడుతున్నదని, కేంద్ర ప్రభుత్వం మద్రాసు చమురుశుద్ధి కర్మాగారాన్ని ఎరువుల ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడంవల్ల దీని అవసరం ఏర్పడిందని చెప్పారు. (యు.ఎస్.ఐ.)

—:o:—

చట్టవిరుద్ధ చర్యలద్వారా హక్కుల సాధన

బలరాజ్ మధోక్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 8 : న్యూఢిల్లీ పౌరులు ప్రజాస్వామ్య హక్కులను కేంద్రప్రభుత్వం ప్రదర్శిస్తుంటే చట్టవిరుద్ధమైన పద్ధతుల ద్వారా వాటిని సాధించుకోవడం కంటే అవి అభివృద్ధికి కావలసిన' హర్షమంగ్ అభివృద్ధి జనసంఘం నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్ ఇక్కడ అన్నారు.

న్యూఢిల్లీ పురపాలక సంఘాల ప్రజాస్వామిక వ్యవస్థ ఏర్పాటు చేయాలని పురపాలక శాఖ ప్రజాస్వామిక పాలన పరిధిని గొప్పగా పెంచుతుందని, ఢిల్లీ రాజధానిలో ఒక పార్లమెంటు ప్రజాస్వామిక హక్కులను సంకటపరచడం సరియైనదిగా లేదని ఆయన పేర్కొన్నారు.

సభలో ఒక తీర్మానంకూడా ఆమోదించబడింది. (యు.ఎస్.ఐ.)

—:o:—

బొంబాయి, జూన్ 8: అనేకమంది సినిమా నటులు పాల్గొనగలరని ప్రకటించబడిన ఒక పత్రికలో నిన్న రాత్రి ప్రొద్దుపోయే [illegible] జరిగిన ఒక పత్రికా సమావేశంలో ప్రకటించిన ప్రకారం ఇలాంటి ఆధారాలు లేవని ఆయన పేర్కొన్నారు. ప్రకటించిన రాత్రిలో ఉన్నదల్లా నిన్న మీరు చదివినట్లు రాజకీయపరమైనదే. ప్రభుత్వం అల్ల [illegible] ప్రకటించిన రాత్రి ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలా ప్రకటించడం సరియైనదిగా లేదని ఆయన పేర్కొన్నారు.

"రాబర్ట్ కెనెడి హంతకుడు జోర్డానీయుడు కాదు"

జోర్డాన్ ప్రధాన మంత్రి ప్రకటన

కైరో, జూన్ 8 : సెనెటర్ రాబర్ట్ కెనెడిని హత్య చేసిన వ్యక్తి సిర్హాన్ బి. సిర్హాన్ అనేవాడు జోర్డానీయుడు కాదని జోర్డాన్ ప్రధానమంత్రి శ్రీ బిజాతఅల్‌తల్ హవునీ కైరో పత్రిక 'అల్‌హెమామోలియా' అనే పత్రికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రకటించారు. అమ్మాన్ అధికార పత్రాలలో ఎక్కడా ఇట్టి వ్యక్తి ఉనికి కనుపడలేదు. అంతేకాదు ఈ హత్యను ఒక జోర్డాన్ వాసిపై మోపేటందుకు అంతర్జాతీయ యూదు సంస్థ ప్రయత్నం చేసేదనికూడా ఆయన ఆరోపించారు. అరబ్‌లనీద ఈ హత్యను రుద్దడానికి ప్రయత్నం జరిగింది. ఆ నూలుకొన్నే తాముకూడా తోడ జూన్ ఎస్. కెనెడి హత్య చేసినట్లు అస్సాల్ అనేది హత్య చేసిన యూదు సంపుటాలూ మరియు మరణాన్ని ఏ యూస్ చెప్పి తీరుతాము అని జోర్డాన్ ప్రధాని అన్నారు.

అఖిల భారత స్థాయిలో పశువైద్య సర్వీసు

ఇతర సర్వీసుల పద్ధతిలో ఏర్పాటు చేయాలని 18వ పశువైద్య మహాసభ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 8: అఖిల భారత స్థాయిలో వైద్యసర్వీసు, పోలీసు సర్వీసుల పద్ధతిలో, వెటరినరీ సర్వీసును కూడా పునర్వ్యవస్థీకరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ 18 వ భారతీయ పశువైద్యమహాసభనిన్న ఒక తీర్మానం ఆమోదించింది.

మహాసభ నిన్నటితో ముగిసింది. భారతీయ వ్యవసాయ సర్వీసు స్థాపించదలచుకొన్న సందర్భంగా దానితోపాటు యీ అఖిలభారత వెటరినరీ సర్వీసును కూడా ఏర్పాటు చేయించాలని ఆ తీర్మానంలో కోరారు.

జంతువుల ఆరోగ్య విషయాలను చూడటానికి ప్రత్యేకంగా ఒక డెప్టీ డైరెక్టర్ జనరల్ అధిపత్యంలో అదనంగా ఒక డివిజను ఏర్పాటు చేయించాలని భారతీయ వ్యవసాయ పరిశోధనామండలిని (ఐ. సి. ఎ. ఆర్) కోరుతూ మహాసభవారు మరొక తీర్మానం ఆమోదించారు. జంతువుల సంబంధమైన విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించి ఒక డెప్టీడైరెక్టరు జనరల్ నదని ప్రస్తుతం వున్నది కాక, అదనముగా దానిని ఏర్పాటుకు ఆ తీర్మానంలోకోరారు.

పశువైద్యవృత్తి సాంకేతిక సంబంధమైనది కాబట్టి విద్యార్థులకు, గ్రాడ్యుయేట్‌లకు, వెటరినరీ సంస్థలలో పరిశోధనలు చేసే ఫెలోలకు ప్రతిభకు సంబంధించిన స్కాలర్‌షిప్‌లను వైద్య, ఇంజినీరింగ్, తదితర సాంకేతికవృత్తులకు చెందినవారితో సమానంగా యివ్వాలని కూడా మహాసభ మరొక తీర్మానంలో కోరింది.

పశువైద్య పట్టభద్రులకు ప్రారంభంలో నెలకు రు. 400 యివ్వాలని వారికి [illeg

ఔరంగాబాదులో దోపిడి, దహనకాండ

మత సంఘర్షణల అణిచివేతకు సైన్యానికి పిలుపు : పట్టణంలో కర్ఫ్యూ అమలు

అమరావతిగాబాద్, జూన్ 8

ఈ పట్టణములో నేటి సాయంత్రం మతకలహాలు చెలరేగి కనీసం ఒక వ్యక్తి మరణించడం, మరో ఎనిమిదిమంది క్షతిపోట్లకు గురికావడం సంభవించిన దరిమిలా రేపు ఉదయం వరకు కర్ఫ్యూ విధించబడింది. పరిస్థితి ఉద్రిక్తంగా ఉండటం చేత శాంతిభద్రతల నిర్వహణలో పోలీసులకు తోడ్పడేందుకు సైనిక దళాలను రప్పించినట్లు అధికారులు చెప్పారు.

పట్టణంలో నలుగురు కంటే ఎక్కువ మంది గుమికూడడాన్ని, ఆయుధాలు ధరించడాన్ని నిషేధిస్తూ జిల్లా మేజిస్ట్రేటు ఈ సాయంత్రం శిక్షాస్మృతి 144వ సెక్షన్ క్రింద ఉత్తర్వులు జారీ చేశారు.

యు. ఎన్. ఐ. వార్తా సంస్థ ఇంకా దిగువ వివరాలు తెల్పింది: అల్పసంఖ్యాక వర్గానికి చెందిన రౌడీల దుకాణాదారులోకరు, రౌడీల మీదకు ఏగబడిన ఒక ఆవును పొడిచి చంపడంతో అల్లర్లు ప్రారంభమయ్యాయని తెలిసింది. పట్టణంలోని పలు ప్రాంతాలలో దుంపలు పేక్కు దుకాణాలను దోచుకుని, వాటికి నిప్పు పెట్టారు. ఒక సినిమాహాలుకూడా తగులబెట్టారు.

షాగంజి, చౌక్, సరస, రాజాబజార్, చిలుపురా ప్రాంతాలలో ఈ అల్లర్లు సంభవించాయి. ఇవి పట్టణంలోని ప్రధాన వ్యాపార కేంద్రాలు.

పట్టణంలోని వివిధ ప్రాంతాలలో పోలీసులు కనీసం ఆరదజను సార్లు రుపాకీకాల్పులు జరిపారు. తత్ఫలితంగా కనీసం ఒక వ్యక్తి మరణించాడని తెలిసింది.

కొందరు వ్యక్తులు కత్తిపోట్లకు గురి అయ్యారనీ, వారిలో ఒకరు మరణించాడని కూడా తెలిసింది. 19 మందిని ఆస్పత్రిలో చేర్చారు. వారిలో ఎనిమిది మంది పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది.

దౌర్జన్య కాండను అణచి వేయడంలో సైనిక పోలీసులు తోడ్పడేందుకు జిల్లా నుంచి ప్రత్యేక రిజర్వు పోలీసు దళాన్ని ఒకటి రప్పించారు. పరిసర జిల్లాలనుంచి కూడా అదనపు పోలీసు దళాలను రప్పిస్తున్నారు.

బొంబాయిలోని పోలీసు ప్రధాన కార్యాలయానికి రాత్రి పొద్దుపోయిన తరువాత అందిన సమాచారాన్ని బట్టి, ఆరంగాబాద్‌లో పరిస్థితి అదుపులోనికి వచ్చినట్లు తెలిసింది. పోలీసులు సైనికులు కల్లోలిత ప్రాంతాలలో గస్తీ తిరుగుతున్నారు. అయినప్పటికీ పరిస్థితి యింకా ఉద్రిక్తంగానే ఉన్నది.

—:o:—

నక్సల్ బరి నాయకుని అరెస్టు

సిలిగురి, జూన్ 8: నక్సల్‌బరీ ఉద్యమానికి సంబంధించిన ఉపనాయకుడు మాలిక్‌ను పోలీసులు నేడు అరెస్టు చేశారు.

సిలిగురిలోని బర్దాన్ రోడ్డు మీద మాలిక్‌ను, పవిత్రసేన్‌గుప్తా, సుకుమార్ రాయ్ అనే మరిద్దరిని అరెస్టు చేశాను.

వీరివద్దగల వేలురూపాయల నగదును కూడా పోలీసులు స్వాధీనపరచుకున్నారు.

టిబెట్‌లో జరిగిన టిబెటన్ కాంగ్రెస్ సమావేశంలో ప్రసంగిస్తున్న శ్రీ బాట్సం శ్రీరామమూర్తి (ఖాదీబోర్డు అధ్యక్షులు) వేదికపై రెవెన్యూమంత్రి శ్రీ ఎ. వి. రాజు, శ్రీ యర్రమిల్లి నరసింహారావు

శాంతియుత సహజీవనం ప్రపంచ శాంతికి రక్షి

భారత్, హంగరీ అధ్యక్షుల ఉద్ఘాటన

బుడాపెస్ట్, జూన్ 8:

విభిన్న సాంఘిక, ఆర్థిక వ్యవస్థలు గల దేశాల మధ్య శాంతియుత సహజీవనం పెంపొందాలన్న విధానం పట్ల తమకు విశ్వాసం కలదని భారత రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్, హంగరీ అధ్యక్షుడు శ్రీ పాల్ లొసాంజ్లు నేడిక్కడ వక్కాణించారు.

భారతరాష్ట్రపతి గౌరవార్థం హంగరీ అధ్యక్షుడు విందు చేశారు. ఈ విందులో రాష్ట్రపతి జాకీర్‌హుస్సేన్, హంగరీ అధ్యక్షుడు లొసాంజ్లు ప్రస్తుత అంతర్జాతీయ సమస్యలపై తమ తమ విశాలభిప్రాయాలు వ్యక్తం చేశారు.

భారత్, హంగరీల మధ్య గల ప్రస్తుత సంబంధాలు రెండు సార్వభౌమ దేశాలు అని ఎంతదూరాన వున్నప్పటికీ, వాటి సాంఘిక ఆర్థిక వ్యవస్థలు భిన్నమైనప్పటికీ సత్సంబంధాలు కలిగి వుండదగ్గవనడానికి తార్కాణమని డాక్టర్ జాకీర్‌హుస్సేన్ పేర్కొన్నారు.

శ్రీ లొసాంజ్లు కూడాతమ ప్రసంగంలో ఈ అభిప్రాయాన్నే వ్యక్తపరచారు. భారత్, హంగరీల స్నేహ సంబంధాలు శాంతియుత సహజీవన సూత్రం ప్రాతిపదికపై అస్థిరంగల లోను అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని లొసాంజ్లు పేర్కొన్నారు.

"అనేక అంతర్జాతీయ సమస్యలపై రెండు దేశాల అభిప్రాయాలు దాదాపు ఒకేరీతిగా వున్నందున మన రెండు దేశాలమధ్య సదవగాహన సత్సంబంధాలు పెంపొందడం జరిగింది" అని ఆయన అన్నారు.

ఉభయ దేశాలు శాంతి, అంతర్జాతీయ సదవగాహనలకు అంకితమైనవని డాక్టర్ హుస్సేన్ అన్నారు.

నేటి అణ్వస్త్ర యుగంలో శాంతి సాధన అత్యవసరమని, మానవాళి తాను సృజించిన విధ్వంసకర శక్తుల ద్వారానే వినాశం కాకుండా వుండాలంటే శాంతిని సాధించడం తక్షణావసరమని, అంతేకాగ, శాంతిని సాధించడం ఒక సత్కార్యంగానే భావించి, వివిధ దేశాల అభివృద్ధికి అవసరమైనదిగా గుర్తించాలని ఆయన ఉద్ఘాటించారు.

బుడాపెస్ట్ ఎగర సౌందర్యాన్ని భారత రాష్ట్రపతి కొనియాడారు. హంగరీ జనాభాలో 20 శాతం మంది ఈ నగరంలోనే నివసిస్తున్నారు.

యూరప్, ఆసియాఖండాల సంస్కృతులకు బుడాపెస్ట్ నగరం సంగమ స్థానంగా కనిపించినదని ఈ సంస్కృతుల సంగమం ఫలితంగా ఆధునిక హంగరీ ఆవిర్భవించినదని రాష్ట్రపతి అన్నారు.

హంగరీ అధ్యక్షుడు ప్రసంగిస్తూ, మన కాలంలో తీవ్రతరమైనదనిపిస్తున్న అంతర్జాతీయ సమస్యలకుపరిష్కారాలకుసాగవడంపై మాకున్న నమ్మకాన్ని ఆధారపడిన్నదని వియత్నామ్ ప్రజలు కష్టనష్టాలకు గురి చేస్తున్న వియత్నాం ప్రజలపై సాగించ బడుతున్న యుద్ధాన్ని తక్షణం నిలిపివేసి కుదుట పడుచున్న శాంతి రక్షణకు అవసరమని అన్నారు.

నాగలాపురం ఆలయం ఉద్ధరణ

మంత్రి రామలింగరాజు వివరణ

హైదరాబాద్, జూన్ 8:

నాగలాపురం శ్రీ వేదనారాయణస్వామి దేవాలయం పునరుద్ధరణకు ప్రభుత్వం పూనుకొంటుందని. దీనిపై ఎంతో ప్రభుత్వశ్రేలతో సంప్రదించి ఆ దేవాలయం పునరుద్ధరణకు ప్రజలంతా తోడ్పాటుతో కృషి చేయవలసి దిగా చిత్తూరు జిల్లా కలెక్టర్ శ్రీ ఆదంబంగారికి తాము తెలియజేశామని దేవాదాయ శాఖామంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు ఇవ్వాళ ఆంధ్రపత్రికి ప్రత్యేకించి చెప్పారు.

ఆంధ్రపత్రిక సౌజన్యానుబంధంలో ప్రచురితమైన వ్యాసములు బొమ్మలు తాము గమనిస్తున్నామని, తాము స్వయంగా ఆ దేవాలయాన్ని సందర్శించి పునరుద్ధరణకు తగిన ఏర్పాటు చేస్తామని, దేవాలయం ఉద్ధరింపబడగలదని విశ్వసించి వచ్చామని మంత్రి తెలిపారు.

ఆ దేవాలయాన్ని ఆ మధ్య తిరుమల తిరుపతి దేవస్థానం క్రింద నిర్వహించబడే దేవాలయాల జాబితాలోకి తీసుకున్నారని, అప్పటి ఏ కారణం వల్లనో ధర్మకర్తృత్వం ఘంటావారు తమ నిర్వహణ నుంచి తీసివేయాలని తీర్మానించారన్నారు. నడుపుతున్న దేవాలయాన్ని తీసివేయడం అగదని వారి నిర్వహణ కొనసాగించడం మంచిదని నచుపి ఇచ్చామని మంత్రి తెలిపారు.

ప్రజలు కూడా యిట్టి వైభవప్రాభవాలు గలిగిన దేవాలయ ఉద్ధరణకు తోడ్పడాలని, ఇందుకు పూనుకుంటున్న ప్రజలకు తమ తోడ్పాటు పూర్తిగా ఉండగలదని మంత్రి తెలియజేశారు.

ఖమ్మంజిల్లా గ్రామంలో కమ్యూనిస్టుల పోరాడి

పెక్కుమందికి గాయాలు

హైదరాబాద్, జూన్ 8: ఖమ్మంజిల్లా దమ్మపేట గ్రామంలో కమ్యూనిస్టులకు, కాంగ్రెసువారికి మధ్య జూన్ 6వ తేదీన కొట్లాట ఏర్పడిన ఫలితంగా కొంత మంది గాయపడినట్లు, ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి నేడు సమాచారం చేరింది.

దమ్మపేట గ్రామానికి చెందిన సుమారు 50 మంది కమ్యూనిస్టులు, కర్రలు, గొడ్డళ్ళు చేతబూని తిరుపతయ్య అనే ఒక కాంగ్రెసు సానుభూతి పరుని ఇంటిపై దాడి చేశారనీ, అక్కడ ఎనిమిది మందిని కొట్టి గాయపరచారని పై సమాచారం తెలుపుతున్నది.

ఆ తర్వాత కమ్యూనిస్టులు మరొక కాంగ్రెసువాది శ్రీ నరసింహారెడ్డి ఇంటిపై దాడి చేసి రాళ్ళు విసిరారు.

శ్రీ నరసింహారెడ్డి కమ్యూనిస్టులమీద తుపాకి కాల్పులు జరపగా ఇద్దరు గాయపడ్డారని పోలీసులకు ఫిర్యాదు చేయబడింది. ఎంతమంది గాయపడినది వివరాలు రాలేదు. కాని గాయపడిన వారందరినీ ఖమ్మం ఆస్పత్రిలో చేర్చారని సమాచారం చేరింది.

రిట్ దరఖాస్తు

హైదరాబాద్, జూన్ 8: శ్రీ ఎ. లక్ష్మీనారాయణ, శ్రీ వి. రామారావు ఎం. ఎల్. సి. శ్రీ గోపాలరావుటాకూర్ తరఫున దాఖలు చేసిన హెబియస్ కార్పస్ రిట్ పిటిషన్‌ను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ. డి. సి. జెట్టి నిన్న దాఖలు చేసుకున్నారు. రాష్ట్ర మహిళ జనసంఘం నాయకురాలు శ్రీమతి ఎ. సుశీలమ్మగారిని రిట్‌ను దాఖలు చేశారు. సోమవారం సాయంత్రం 2—30 గంటలకు రిట్ విచారణ జరుగుతుంది.

భద్రతాదళాలతో నాగా ద్రోహుల పోరు: పలువురి మృతి

కోహిమా, జూన్ 8

నాలో శిక్షణ పొందిన సుమారు 200 మంది నాగా ద్రోహులతో, ఇక్కడికి ఎనిమిది మైళ్ళ దూరంలోని ఆరు వేల అడుగుల ఎత్తుగల ఒక కొండపైగల అరణ్యంలో నిన్న రోజల్లా భీషణ పోరాటం జరిగిన దరిమిలా భారతీయ భద్రతాదళాలు నేడు ఏరివేత చర్యలు కొనసాగిస్తున్నాయి.

ఈ పోరాటంలో చాలామంది గెరిల్లాలు మరణించడమో, గాయపడటమో సంభవించిందనీ, విప్లవోపాలు తుపాకులు, మర్మతరపు మరతుపాకులు, చైనాలో తయారైన రేలర రకం పరతుపాకులు, ఆటోమేటిక్ రైఫిళ్ళు, పాకిస్తాన్‌కు చెందిన షార్ట్—రేంజి రాకెట్లు, ప్రయోగించారనీ అధికారవర్గం ద్వారా తెలిసింది.

భారతీయ భద్రతాదళాలు 24 మంది గెరిల్లాలను ఖయిదీలుగా పట్టుకొనడమేకాక, చైనాలో తయారైన ఆయుధాలను, మందుగుండుసామగ్రులను కూడా వారి ఎత్తున స్వాధీనం చేసుకున్నారు.

భద్రతా దళాలవారు కూడా కొందరు గాయపడటమో మరణించడమో సంభవించింది.

పట్టుబడిన సామగ్రులలో ఒక 60 ఎం. ఎం. చైనీస్ తలిప్పి, చైనీయులు వినియోగించే 7.62 రైఫిళ్ళు, చైనా గుర్తులు గల మందుగుండు పెట్టెలు ఉన్నాయి.

పర్వతంపై గల దుర్గమారణ్యంలో ఈ గెరిల్లా శిబిరం చాలా నెలలుగా పనిచేస్తున్నదని అధికారవర్గాలవారు తెల్పారు.

సమీప గ్రామాలనుంచి అవోర సదర్శాలు తప్పించుకుంటూ, విప్లవోపాలు అక్కడ గెరిల్లా శిక్షణ పాఠశాలను నిర్వహిస్తున్నారనీ, చాలాబట్టుకు అక్కడ శిక్షణ అభ్యసించిన కూడా తెలిసింది.

ఆకాశవాణి

మంగళవారం, జూన్ 11

హైదరాబాద్ ఎ

(405.4 మీ)

ఉ:—6.30 సంప్రదాయతరం 6.45 భక్తి రంజని 7.15 విజయవాడ వలె 7.45 సంకీర్తన 7.55 సూక్తి ముక్తావళి 8.30 వార్తలు 8.35.

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 పనితనాలు 1.40 చిత్రసీమ.

సా:—5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 నృత్య పటనము 7.30 చిత్రసీమ 8.00 సీరు కోరిన పాటలు 8.30 న్యూరినెట్ 9.30 విజయవాడ వలె 10.40 జనగణమన.

హైదరాబాద్ బి

(కడప:—333.3 మీ)
(విశాఖపట్నం:—322.6 మీ)

సా:—5.55 నుండి రా:—10.40 వరకు.

(283 మీ)

మ:—2.00 పోటీ భాన్ : తబ్లా 2.20 పోటీభాన్ తబ్లా.

సా:—7.30 కె. డి. కాటీకర్ : ఖయాల్ 8.40 కె. డి. కాటీకర్ : ఖయాల్ 9.00 చిత్రవలోకి 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ:—6.00 సంప్రదాయతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 6.50 వాద్య సంగీతం 7.15 వింజమూరి లక్ష్మి మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 పనితనాలు.

సా:—5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15పురాణ కాలక్షేపము 6.30 చిత్రతరంగిణి 7.15 పంటసీమలు 7.45 రేడియో వార్తావాహిని 8.00 లలిత సంగీతం 8.40ప్రాచీన సుగమ సంగీత 9.30 పాండవ రాజమార్గము (హరికథ) 10.35 జనగణమన.

మద్రాసు ఎ

(416.7 మీ)

ఉ:—6.00 సంప్రదాయతరం 6.45సంగీత రామృతం 7.30 ఆల్. వేదవల్లి : గ్రాత్రం 8.45 గీత మంజరి 9.15 జి. ఫ. జానకి : వీణ 9.45 పి. శ్రీనివాస్ : గ్రాత్రం 10.30 మధురగీతం.

మ:—12.30 గ్రాత్రం 1.30 వాద్య గోష్ఠి 1.45 చిత్రగానం.

సా:—5.30 కార్మికుల కార్యక్రమము 6.45 చిత్రగానం 8.45 జానపద గేయాలు 9.15 కె. ఆర్. గణపతి : వేణువు 10.30 సీతమాలిక 11.00 జనగణమన.

—:o:—

నేతాజీ దేశభక్తి

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి :

సికింద్రాబాదులో విగ్రహం

హైదరాబాద్, జూన్ 8: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎదురుగా ఏర్పాటు చేయబడిన నేతాజీసుభాస్‌చంద్రబోస్ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ సాయంత్రం ఆవిష్కరించారు.

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, నేతాజీకి జోహారు అర్పించారు. నేతాజీ అంటే దేశభక్తుడు ప్రపంచంలో మరే దేశంలోనూ జన్మించలేదని తమ అభిప్రాయమనీ, భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సంపాదించడమే ఆయన సర్వకార్యకలాపాలకు ఏకైక లక్ష్యంగా ఉండేదని, శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

అభివృద్ధి చెందిన దేశాలతో కనిపిస్తున్న అంతరాలను తగ్గించడానికి పన్ని దోరణులను ప్రవేశపెట్టి, సామాజిక తత్వధారి ఏదుతున్నదన్న భావం తమకు కలుగుతున్నదనీ, కేవలం భవిష్యత్ ఆశయాన్ని ప్రయోజనంలేదని దీని వల్ల తలుతున్నదనీ, సమగ్ర విలువలనుగూర్చి ఆలోచించాలనీ ముఖ్యమంత్రి అన్నారు.

నిర్మాణాత్మక శక్తి నేతాజీ విగ్రహాన్ని సమర్పించిన సంఘం ఏర్పాటు చేసింది.

సభలో బనాస్‌లాల్ సెహ్రా, రాజేంద్ర ప్రసాద్, లాల్‌బహదూర్‌శాస్త్రి, లాలాలజపతిరాయ్ విగ్రహాలను కూడా ఏర్పాటు చేయాలని గానే పాలక సంఘం భావిస్తుంది.

సభకు సమర్పక సంఘం అధ్యక్షుడు శ్రీ కె. కొండారెడ్డి అధ్యక్షత వహించారు. సమాచారశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి కూడా ప్రసంగించారు.

కృష్ణాజలాల వివాదం

మధ్యవర్తికి నివేదించడానికి కేంద్ర నిర్ణయం

బెంగుళూరు, జూన్ 8: కృష్ణానది జలాల వివాదాన్ని మధ్యవర్తి పరిష్కారానికి నివేదించవలసి భారతప్రభుత్వం నిశ్చయించింది.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో జూన్ ఒకటవ తేదీన చేసిన ప్రయత్నాలు కృష్ణ జలాలవివాదం చాలా కాలం నుంచి అపరిష్కృతంగా వున్నదనీ, దీనిపై త్వరలో ఒక మధ్యవర్తిని నియమించవలసి వస్తుందని కేంద్ర ఆలోచన చేస్తోందనీ, శాంతి సంస్థల కొరకు తెలియజేశారు.

ఈ రోజు ప్రధాని మీడియాసమావేశాన్ని, వివాదం గురించి నిర్ణయించుటకు మైసూరు సీఎం తిరిగి కేంద్ర ఆలోచన చేస్తున్నట్టు, శాంతి సంస్థల కొరకు తెలియజేశారు.

యూ'బ్రిజిల్' కానల్ని భూత అద్దము క్రింద పోల్చి చూడండి



బినాకా టూత్ బ్రష్
క్షేమకరమైన 'గుంత్రని బ్రిజిల్' కానలతోపాటి చిగుళ్ళను తెగనీయదు

పరిశుభ్రముగా తోమండి
క్షేమకరముగా తోమండి
బినాకా తో తోమండి

CIBA 68A 47/19 TEL

సీటిపారుదల సమస్యలతో సతమత మవుతున్నారా!



మీనన్ ఇంజన్లు

సాను దీని సరళతా సమస్యలను మీనన్ డీజిల్ ఇంజన్లు పరిష్కరించేస్తాయి.
సాంకేతికంగా నిర్దుష్టమైనవి, బలమైనవి, ధృఢమైనవి. ఇవి చాలా తక్కువ ఇంధనంతో పని చేస్తాయి. ఏలాంటి లోపమూ లేకుండా పని చేయడానికి ఇవి సమర్థమైనవి.
మీనన్ పంపాయిలు నూతులే బరీనుపేసే ఒక గ్యాలన్ డీజిల్ జానతో 60,000 గ్యాలన్ల నీరు పంపు చేయగలవు.
మీనన్ ఇంజన్లను సరళతానికి ప్రత్యేక శ్రద్ధతో ఏమీ లక్ష్యపెట్టేయి. వాటిని సరళతం సులభంగా, సరళమైన జిల్ పాడికోలు. అమ్మకం అనంతరం సమర్థవంతమైన సర్వీసింగ్

ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకమువారే అంగీకరించబడినవి

మీనన్ & మీనన్
విక్రమనగర్, కొల్లాపూర్, మహారాష్ట్ర రాష్ట్రం
ఆంధ్రప్రదేశ్ & సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :
ది అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కంపెనీ
4 శ్రీ కే. దుర్గాభవన్ రాష్ట్రపరోక్ష.
సికింద్రాబాదు-3 (ఆ.ప్ర.)



6 H.P. 650 RPM
Crude Oil engine

5 H.P. 1500 RPM
Diesel engine

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 23

Applications are invited for undermentioned posts. Age as on 1.1.68 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 8th July, 1968 (22nd July, 1968 for applicants from abroad and for those residing in the Andamans & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Two posts at S. No. 15 and posts at S. Nos. 1, 2, 3, 4 and 17 permanent. Post at S. No. 12 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 9, 13 and 14 temporary but likely to be made permanent. Thirty-one posts at S. No. 15 and posts at S. Nos. 5, 10 and 11 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 6, 7 and 16 temporary but likely to continue. Post at S. No. 8 temporary but likely to continue for about four years.

One post at S. No. 11, eight posts at S. No. 14 and post at S. No. 5 reserved for Scheduled Castes candidates. One post at S. No. 14 and post at S. No. 8 reserved for Scheduled Tribes candidates. If suitable candidates from these communities are not available, all these posts are to be treated as unreserved. Post at S. No. 16 reserved for Scheduled Castes candidate who alone need apply. Post at S. No. 5 reserved for Scheduled Tribes candidate who alone need apply. Post at S. No. 10 reserved for Scheduled Castes/Scheduled Tribes candidate and others need not apply. Five posts at S. No. 15 reserved for Scheduled Castes candidates, five posts at S. No. 15 reserved for Scheduled Tribes candidates and two permanent posts at S. No. 15 reserved for released Emergency Commissioned/Short Service Commissioned officers.

1. One Technical Director (Chemicals), Tariff Commission, Bombay, Ministry of Commerce. Pay Rs. 1100—50—1400. Age 45 years and below. Qualifications essential (i) Master's degree in Chemistry or Applied Chemistry of a recognised university *or* Degree in Chemical Engineering or Chemical Technology of a recognised university. (ii) About five years' practical experience of manufacture of chemicals in a chemical industry or in a government technical department including administrative experience in a responsible technical post.

2. One Executive Engineer (Automobile), Municipal Corporation of Delhi. Pay Rs. 700—40—1100—50/2—1250 plus a car allowance of Rs. 150 p.m. subject to maintenance in proper working condition for discharge of official duties. Age 40 years and below. Relaxable for government servants and employees of the Municipal Corporation of Delhi. Qualifications essential: Degree in Automobile Engineering of a recognised university or equivalent with four years' experience in a responsible capacity in a motor workshop of repute. *OR* Diploma in Automobile Engineering of a recognised institute or equivalent with eight years' experience in an automobile workshop, inclusive of at least four years' experience as incharge of the workshop.

3. One Principal, Industrial Training Institute, Indranagar (Agartala), Government of Tripura, Department of Industries. Pay Rs. 300—30—510—EB—30—750—EB—30—900. Age 45 years and below. Qualifications essential: Degree in Engineering/Technology of a recognised university or equivalent preferably with about one year's professional or teaching experience. *OR* Diploma in Engineering/Technology of a recognised university/institution or equivalent with about five years' professional and/or teaching experience in an engineering workshop or an industrial institute.

4. One Branch Manager, Films Division, Ministry of Information & Broadcasting. Pay Rs. 375—25—575. Age 40 years and below. Qualifications essential (i) Degree of a recognised university. (ii) About five years' experience in a supervisory capacity in a film distribution organisation of standing or in a government office in a responsible supervisory capacity.

5. One Senior Geographer, Office of the Registrar General of India, Ministry of Home Affairs. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years and below. Qualifications essential: At least second class Master's degree in Geography or Economics with Honours degree in Geography of a recognised university, or equivalent.

6. One Labour Enforcement Officer (Central), Office of the Chief Labour Commissioner (Central). Pay Rs. 350—25—575. Age 30 years and below. Qualifications essential (i) Degree of a recognised university preferably with Economics or Social Sciences. (ii) Degree in Law of a recognised university *OR* Master's degree in Economics or Social Science of a recognised university or equivalent. (iii) Two years' experience in labour welfare work or Diploma of a recognised institution in labour welfare or labour laws.

7. One Garden Superintendent, Forest Research Institute & Colleges, Dehra Dun, Ministry of Food, Agriculture, Community Development & Co-operation. Pay Rs. 350—25—500—30—590—EB—30—900. Age 30 years and below. Qualifications essential (i) B.Sc. degree in Agriculture of a recognised university or equivalent, or B.Sc. degree with Botany and a diploma in Horticulture of a recognised university or equivalent. (ii) About three years' experience in layout and maintenance of botanical garden.

8. One Assistant Engineer (Electrical), Farakka Barrage Project, Ministry of Irrigation & Power. Pay Rs. 350—25—900—30—590—EB—30—800—EB—30—830—35—900. (A Project Allowance according to rules will be given when employed on construction site). Age 30 years and below. Qualifications essential: Degree in Electrical Engineering of a recognised university or equivalent.

9. Three Assistant Anthropologists (Cultural), Anthropological Survey of India, Ministry of Education. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential (i) Master's degree in Anthropology of a recognised university or equivalent with evidence of specialisation in Cultural Anthropology. (ii) About one year's research experience in the field of Cultural Anthropology.

10. One Orthopaedic Surgeon in the Specialists' Grade of Central Health Service Class I, Ministry of Health, Family Planning & Urban Development. Pay Rs. 600—40—1000—EB—50—1300 plus non-practising allowance @ 50% of pay subject to a maximum of Rs. 600 p.m. Age 45 years and below. Qualifications essential (i) A recognised medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of educational qualifications included in Part II of the Third Schedule should fulfil the condition stipulated in Section 13(3) of the Indian Medical Council Act, 1956. (ii) A post-graduate qualification in Orthopaedics, e.g. M.S., M.C.H. (Orthopaedics) (Liverpool), F.R.C.S., D.Orthopaedics, D.Orth. S., or equivalent. (iii) For post-graduate degree holders at least three years', and for diploma holders at least five years' work in a responsible position connected with the speciality.

11. Three Posts in Grade-III of the Indian Statistical Service, Class I. Pay Rs. 700—40—1100—50/2—1250. Age between 25 and 35 years (i.e. must have attained the age of 25 years and must not have attained the age of 35 years). Not relaxable for government servants. Qualifications essential (i) Second class Master's degree in Statistics, Mathematics or Economics of a recognised university, or equivalent. *OR* Degree of a recognised university with Mathematics or Statistics as a subject plus a recognised diploma obtained after at least two years' post-graduate training in Statistics. (ii) Five years' experience in statistical work/investigation/research in recognised institutions or government departments or commercial concerns of repute. (iii) Evidence of acquaintance with modern development in statistical and allied sciences.

12. One Investigator, Central Health Education Bureau, Directorate General of Health Services, Ministry of Health, Family Planning & Urban Development. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years and below. Qualifications essential (i) Master's degree in Statistics or Sociology, Social Psychology or Cultural Anthropology of a recognised university, or equivalent. (ii) About two years' experience of participation in field research on social problems including analysis of data and preparation of reports. (iii) Knowledge of Hindi or any of the regional languages (other than Hindi).

13. One Senior Lecturer in Mathematics, D.M. College, Imphal, Government of Manipur. Pay Rs. 550—40—830—EB—45—1100. Age 40 years and below. Qualifications essential (i) Doctorate in Mathematics or at least first class Master's degree in Mathematics of a recognised university or equivalent. (ii) About three years' research experience and/or teaching experience preferably of post-graduate classes.

14. Twenty-seven Assistant Aerodrome Officers, Civil Aviation Department. Number of posts is liable to be altered. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900 after successful completion of training for a period of eight months during which the selected candidates will be treated as apprentices and given a stipend of Rs. 150 per mensem. However, in case of permanent government servants pay will be regulated in accordance with the provision of F.R. 22-B (3). Age 30 years and below. Qualifications essential: A candidate must *either* (i) be a graduate in Engineering of a recognised university or possess equivalent qualifications; *or* (ii) possess B.A. or B.Sc. degree of a recognised university with Physics or Mathematics as one of the subjects; *or* (iii) hold the diploma of the Indian Institute of Science in Telecommunications or possess a Bachelor's degree with 'Wireless' as a special subject or possess qualifications in Radio or Telecommunications equivalent to a degree; *or* (iv) have passed the Intermediate examination of a recognised university or its equivalent and have held: (a) a 'B' Pilot's Licence with not less than 200 hours of solo flying as a Pilot, or (b) a Commercial Pilot's Licence after 250 hours of solo flying, or (c) a Flight Navigators' Licence, or (d) a First Class Navigators' Licence; *or* (v) hold or have held commissioned rank for not less than four years in the General Duties Branch of the Indian Air Force.

15. Thirty-three Assistant Controllers of Imports & Exports, Import & Export Trade Control Organisation, Ministry of Commerce. Pay Rs. 400—25—500—30—590—EB—30—800. Age 35 years and below. Qualifications essential (i) Degree of a recognised university or equivalent. (ii) About five years' experience in responsible supervisory capacity in government service or business concern.

16. One Technical Assistant (Models), Directorate of Advertising & Visual Publicity, Ministry of Information & Broadcasting. Pay Rs. 325—15—475—EB—20—575. Age 35 years and below. Qualifications essential (i) Diploma in Commercial Art or Modelling of a recognised institution. (ii) About three years' practical experience of fabrication of models in wood, metal, plaster etc. in a well-established model manufacturing firm or display agency or technical workshop.

17. Four Assistant Superintendents (Gardens), Municipal Corporation of Delhi. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Relaxable for government servants and employees of Municipal Corporation of Delhi. Qualifications essential (i) Degree in Agriculture or Botany with Horticulture as a special subject of a recognised university or equivalent diploma in Horticulture of a recognised university/institution. (ii) About three years' experience in Horticulture including ornamental gardening over various fields of Horticulture. (iii) Adequate administrative experience.

CORRIGENDUM

One Senior Lecturer in Clothing & Textiles, Home Science College, Chandigarh Administration. Reference item 19 of Commission's Advertisement No. 21 published on 25-5-68. The qualifications already advertised for the post are amended to read as follows: (i) Second class M.Sc. degree in Home Science (Clothing and Textiles) of a recognised university or equivalent. (ii) About three years' teaching experience in clothing and textiles. Other conditions remain unchanged. Closing date for receipt of applications extended to 1-7-68.

davp 560(10)/68

స్వర్గీయ కెనెడీకి జాన్సన్ శ్రద్ధాంజలి

సర్పిపట్ట పిస్టల్ కలిగిన వ్యక్తి అరెస్టు

న్యూయార్క్, జూన్ 8: ఇక్కడి సెంట్రల్ పార్క్‌లో పెద్దలు ఉపాధ్యాయిగిస్తున్న ఒక వ్యక్తిని నేడు పోలీసులు అరెస్టు చే

విశాఖజిల్లా గ్రామాలకు విద్యుత్ సప్లయి ఏర్పాట్లు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, జూన్ 9 : ఈ సంవత్సరము విశాఖజిల్లాలో 28 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయటం జరుగుతుంది. ఇది వరకు విద్యుచ్ఛక్తి సరఫరా జరుగుతూన్న గ్రామాలలో 1300 బావులకు విద్యుచ్ఛక్తి పంపులు ద్వారా వ్యవసాయకార్యక్రమములకు ఉపయోగపడేటట్లుగా విద్యుచ్ఛక్తి ఉపయోగించుకునే అవకాశము రైతులకు జిల్లా అధికారులు కల్పిస్తున్నారు.

జిల్లాలో సగము భాగము మన్యప్రదేశము. ఈ మన్య ప్రదేశము ఎనిమిది బ్లాకుల క్రింద పరిపాలనలో ఉంది. మన్య ప్రాంతములో గిరిజనాభివృద్ధికి జరుగుతూన్న కార్యక్రమమునకు తోడు—చింతపల్లి, పాడేరు సమితులలో 12 గ్రామాలలో విద్యుచ్ఛక్తి రూ 20 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేయుటకు విద్యుచ్ఛక్తి బోర్డు అంగీకరించింది.

బోర్డు ఖర్చుతో 150 విద్యుచ్ఛక్తి పంపు సెట్టులను గిరిజనుల వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమములకు గిరిజనులకు లభ్యమవుతాయి.

విశాఖజిల్లాలో చాలా వరకు గిరిజనులు వ్యవసాయ కార్యక్రమముల మీదనే ఆధారపడి జీవిస్తున్నారు.

గిరిజనుల పురాతన వ్యవసాయ పద్ధతుల నుంచి—సాంకేతిక సలహాలతో కూడుకున్న, ఎక్కువ లాభదాయకమైన వ్యవసాయ కార్యక్రమములు గిరిజనులకు అలవాటుచేస్తూన్న అధికారులు అభినందనీయులు.

—:o:—

ప్రకటన

తమ్మాడూ, రామశాస్త్రీ !

నీవు పోయిన శనివారం ఇల్లు వదలిపెట్టి పోయినప్పటినుండి, అమ్మ, నాన్న బాగా దిగులుపడి ఉన్నారు. కాబట్టి ఎక్కడ ఉన్నా వెంటనే ఇంటికి రావలసినది. నిన్ను మేము ఎవరము, ఏమీ అనము.

జి. ఎస్.ఎస్. శాస్త్రి
గుంటూరు, తేదీ: 8.6.68.





ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : స్టీల్ స్ట్రీట్ హౌస్, 4వ ఫ్లోర్, దిన్‌షా వాచా రోడ్, బొంబాయి-1.

స్టోయిట్స్/మద్రాస్

కె.కె.కె. స్టేట్ ఆఫ్ మద్రాస్

శుక్రవారం పై నౌక ప్రయాణీకులతో, సరకులతో కింగపురు, పోర్టు బ్లెయిర్, పినాంగు మరియు ప్రయాణమై నాగపట్నం వస్తుంది 11-6-1968 తేదీ ఉ॥ 7 గంటలకును, మద్రాసునకు 12-6-1968 తేదీ ఉ॥ 7 గంటలకును వచ్చి చేరుకొనును. నౌక నందు వెళ్లగోరే ప్రయాణీకులు నౌకనుండి దింపబడుదురు. మద్రాసు ప్రయాణీకులు వార్తుక్వేల్ తీసుకొనబడుదురు. వివరాలకు :

కె.పి.వి. షేక్ మహమ్మద్ రావుథర్&కో, 41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 25756 తంతి: 'SHIPINDIA'
6 Lines

వండికాళ, నాగపట్నము
ఫోన్: 72 తంతి: 'SHIPINDIA

'తోడేలు బాలుని' విచిత్రగాథ

లక్నో, జూన్ 9—'తోడేలు బాలునిగా' పేరుపడి ప్రపంచ వ్యాప్తంగా కుతూహలాన్ని రేకెత్తించి ఇటీవల 14 సంవత్సరాల చికిత్స అనంతరం లక్నో ఆసుపత్రిలో మరణించిన 'రాము' అనే విచిత్ర వ్యక్తి గురించి వైద్యులు శవ పరీక్ష అనంతరం మరి కొన్ని వివరాలను కనుగొన్నారు.

'తోడేలు బాలుడు' 'రాము' పుట్టినప్పుడు అతని మెదడుకు లోపల కనపడని దెబ్బ ఏదో తగిలి అతి ముఖ్యమైన భాగం పాడైపోయిందని వైద్య నిపుణులు భావిస్తున్నారు. "తోడేలు బాలుడు 'రాము"ను అడవిలో తోడేళ్లు పెంచాయన్న విషయం మీద వైద్యులకు తగినన్ని సాక్ష్యాధారాలు లేని కారణంగా నమ్మకం లేదు. "రాము" అని ఈ విచిత్ర వ్యక్తిని 14 సంవత్సరముల క్రితం లక్నో ఆసుపత్రిలోనే నామకరణం జరిగింది. చనిపోయేనాటికి ఈ వింత వ్యక్తికి వయస్సు 28 సంవత్సరములు అని వైద్యులు పరీక్ష ద్వారా నిర్ణయించారు. 'శవ పరీక్ష'లో తెలిసిన అంశాల నివేదిక మీద 'రాము' కేసు మీద దేశ మొత్తం మీద నుంచి ఇక్కడకు వచ్చి అగస్టులో జరిగే సమావేశంలో ప్రఖ్యాతపాథాలజిస్టులు,డాక్టర్‌లు చర్చించుతారు.

'రాము' ప్రవర్తన అలవాట్లు అన్నీ తోడేలు మాదిరిగా వుండేవి. 'ఊళ' వేసేవాడు. గోళ్లు పొడుగ్గా మెలికలు తిరిగి వుంటాయి. నోటిలోనుంచి పళ్లు కోరలంటిని బయటికి వచ్చి వుండేవి. పచ్చిమాంసం తినేవాడు. నీళ్లు జంతువులకు మల్లేగ్రాగేవాడు. మనుషుల చెలిమి అంటే భయం, అయిష్టం ప్రదర్శించేవాడు. 'శ్వాసజాతి' జంతువులు అంటే చెలిమికి సర్దాపడేవాడు. వీటిని బట్టి ఇతన్ని తోడేళ్లు పెంచాయోమోనని అనుకోగల అవకాశాలున్నాయి కాని, సాక్ష్యాలు లేవు గనుక వైద్యులు ఈ సిద్ధాంతాన్ని కొట్టి పారేశారు ఈ విచిత్ర బాలుడు, 1954 జనవరి 17వ తేదీనాడు ఒక మూడవ తరగతి రైలుపెట్టెలో పోలీసులకు దొరికాడు. వారు లక్నో ఆసుపత్రికి అప్పగించారు. ఇతను రైలుపెట్టెలోకి ఎట్లా వచ్చాడు అన్నది తెలియదు. 14 సంవత్సరముల చికిత్సకాలంలో ఈ తోడేలు బాలుడు కొంచెం వండిన గాయగూరలు, పళ్లు తినడానికి అలవాటుపడ్డా వచ్చి మాంసమే అతని ప్రధానాహారం. చివరి ఆరుమాసాలు చాలా జబ్బునపడి ఏప్రిల్ 10 వ తేదీన మరణించాడు. ఇతని మెదడులో మాటలను ఆదేశించగల విభాగం పూర్తిగా దెబ్బతిన్నందువల్ల పుట్టిననాటినుంచి మాట అనేది రాలేదని కపాల పరీక్ష తెలుపుతోంది. అంతే గాక మెదడు కూడా మామూలుగా ఆ వయసుకుండవలసిన దానికన్నా చిన్నదిగా వున్నదట.

బేకరీలకు, శీతల పానీయములు, మిఠాయి, ఐస్ క్రీమ్‌వగైరా.

బ్రూక్స్
ఫ్లేవరింగ్ ఎస్‌సన్సులు
తయారు చేయువారు:
సి & డి. బ్రూక్స్ & కో
6/105-ఇ, మౌంట్ రోడ్
మద్రాసు-13.
EP.CDB-2

కెనెడీ అంత్యక్రియలు

(1 వ పేజీ తరువాయి)

జాక్వెలిన్ కెనెడీ ఆమె పిల్లలు మొదట రాబర్ట్ కెనెడీ సమాధివద్దకు, ఆ తర్వాత జాన్‌ఎఫ్ కెనెడీ సమాధివద్దకు వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. శవపేటికను ఖననం చేస్తున్న సమయంలో నల్లటి వస్త్రంతో ముఖాచ్ఛాదన చేసుకొన్న శ్రీమతి ఎథెల్ కెనెడీ ఆమెను అనుసరించి అధ్యక్షుడు జాన్సన్ తదితరులు నెమ్మదిగా స్మశానవాటిక విడిచి వచ్చారు.

అంతకు ముందు న్యూయార్క్ నుంచి కెనెడీ భౌతికకాయాన్ని రైలులో తీసుకుని వచ్చాను.

ఆర్లింగ్టన్ జాతీయ స్మశానవాటికకు వెళ్లిన అధికార బృందానికి అధ్యక్షుడు జాన్సన్ నాయకత్వం వహించారు. స్మశానవాటికవద్ద పెద్ద ఎత్తున రక్షణ ఏర్పాట్లు చేశారు. రైల్వే స్టేషన్‌నుంచి శవపేటికను వూరేగింపుతో ఆర్లింగ్టన్ శ్మశాన వాటికవద్దకు గొనివచ్చారు. అయిదుమైళ్ల మార్గం పొడవునా వందలాది మంది పోలీసులు, జాతీయ రక్షణ దళాలు గూడచారి దళం ఏజంట్లు కాపలావున్నాను.

శవపేటికను తీసుకుని వస్తున్న రైలు బాల్టిమోర్ స్టేషన్ మీదుగా వెడుతున్నప్పుడు అక్కడ చేరిన10 వేల మంది పాటలు పాడారు.

వాషింగ్టన్‌లో రాబర్ట్ కెనెడీకి శ్రద్ధాంజలి ఘటించడానికి చేరిన వేలాదిమంది ప్రజానీకంలో అశ్రునయనాలతో కూడిన నీగ్రోలు కూడా చాలామంది వున్నారు. ఒకమూల వర్షం పడుతున్నా వారు శవపేటికను చూసేందుకు వేచివున్నారు.

యుద్ధంలో మరణించినవారు పౌర ప్రముఖులు 147 వేల మందిని ఖననం చేసిన ఆర్లింగ్టన్ స్మశానవాటికవద్ద కెనెడీకి అంత్యక్రియల నిర్వహణ జరిగింది. ఈ సమాధి జాన్ ఎఫ్. కెనెడీ సమాధికి 60 అడుగుల దూరంలో ఒక్, మస్గ్రోవియా తరుచ్చాయలలో ఏర్పాటు అయింది.

ఫ్రాన్స్ అల్లర్లు మళ్లీ వ్యాపించే ప్రమాదం

విద్యార్థులకు, పోలీసులకు మధ్య ఘర్షణ: తపాలా సిబ్బంది సమ్మె కొనసాగింపు

పారిస్, జూన్ 8 : అధ్యక్షుడు డిగాల్ గత రాత్రి రేడియో, టెలివిజన్‌లలో ప్రసంగించిన కొద్ది గంటల కాలంలోనే నేడు ఫ్రాన్స్‌లో అనిశ్చితంగా కదున్న సాంఘిక, రాజకీయ సంక్షోభం తిరిగి ప్రజ్వలించే ప్రమాదం కనిపిస్తున్నది.

డిగాల్ నిన్న రాత్రి ప్రసారం చేసిన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కార్మికులు, విద్యార్థులు తిరుగుబాటును ఆణచి వేయడానికి పెట్టుబడిదారీ విధానం, కమ్యూనిజం అవలంబించాలన్న వాదాన్ని త్రోసి పుచ్చారు.

రానున్న జనరల్ ఎన్నికల ఫలితాలు మరో విధంగా ఉంటే ఫ్రెంచి ప్రజలు, ఫ్రాన్స్ స్వాతంత్ర్యానికే ముప్పు ఏర్పడ గలదని ఆయన హెచ్చరించారు.

అయితే ఆయన ఒకవైపు ప్రసంగం చేస్తూండగానే పారిస్ సమీపంలో విద్యార్థులు రహదారులపై ఆటంకాలు కలిగించడం, గడ్డివాములు తగులబెట్టడం వంటి చర్యలకు పూనుకున్నారు. పోలీసులకు, విద్యార్థులకు మధ్య ఘర్షణ జరిగింది.

పారిస్‌కు తపాలా బట్వాడాను స్తంభింపచేసేదృష్టితో, రాజధానిలో రైల్వేలు స్టేషన్లలోని తపాలా సిబ్బంది తప్ప, మిగతా తపాలా సిబ్బంది అంతా మళ్లీ సమ్మె జరపాలని నిశ్చయించారు.

పారిస్‌కు వాయవ్యంగా ఉన్న ఫ్లిన్స్‌వద్ద రెనాల్ట్ మోటారు కర్మాగారం వద్ద నిన్న పోలీసులకు, విద్యార్థులకు, కార్మికులకు మధ్య ఘర్షణ జరిగింది. ఫ్యాక్టరీ ముందు పోలీసులతో ప్రత్యక్షంగా ఘర్షణ పడిన అనంతరం వేలాది మంది ప్రదర్శకులు ప్రక్కనున్న ఎలిజబెత్‌విల్ పట్టణానికి వెళ్లి రాళ్లు, సీసాలతో పోలీసులపై దాడి చేశారు.

ఈ సంఘర్షణలలో 20 మంది ప్రదర్శకులు, ముగ్గురు పోలీసులు గాయపడ్డారని అనధికార అంచనాల వల్ల తెలుస్తున్నది.

ఫ్లిన్స్‌కు సమీపంలోని వెస్ ముంరాక్స్ వద్ద నౌకా కార్మికులు, విద్యార్థుల సమావేశం జరిగింది. కార్మిక నాయకులు, వామపక్ష రాజకీయ నాయకులు కొందరు ఈ సభలో ప్రసంగించారు. సమ్మెచేస్తున్న వారికి పూర్తి మద్దతు ఇవ్వ గలమని రాజకీయ నాయకులు హామీ ఇచ్చారు.

టెలివిజన్, రేడియోలలో ప్రభుత్వ ప్రసారాలు, పరిమితంగా వార్తలు, వినోద కార్యక్రమాలు మాత్రం ప్రసారం చేస్తున్నప్పటికీ, దీనికి సంబంధించిన వివాదం ఇంకా కొనసాగుతున్నది. సమాచార శాఖా మంత్రి గుయెనా నేడు టెలివిజన్, రేడియో ప్రతినిధులతో చర్చలు జరిపారు.

మితవాద విస్తృత సంస్థ నాయకుడుగా పోలీసులచే మాజీ ప్రధాని వెదకబడుతున్న జార్జిస్ బిడాల్ట్ నేడు ఫ్రాన్స్ తిరిగి వచ్చారు. ఆయన పారిస్ కోర్టులో హాజరుకాగా, 1962 లో ఆయనపై జారీ చేసిన అరెస్టు వారెంటు రద్దు చేయబడింది.

ఆ తర్వాత బిడాల్ట్ కోర్టు భవనం వెలుపలికి వచ్చి ఒక పత్రికా ప్రకటనచేస్తూ తాను మళ్లీ పారిస్‌కు స్వేచ్ఛా పౌరునిగా రావడం సంతోషం కలిగిస్తున్నదన్నారు. ఆయన బెల్జియం నుంచి రోడ్డు మార్గంపై ఇక్కడకు వచ్చారు.

సోల్ సెల్లింగ్ ఏజంట్స్: మెసర్స్ ఆకర్ & జయంతిలాల్ సోమభాయి పటేల్ & కంపెనీ గురివారి వారివీధి, విజయవాడ. సోల్ ఎక్స్‌పోర్ట్ ఏజంట్స్: మెసర్స్ లాల్‌భాయి ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్, కంట్రాక్టర్ బిల్డింగ్, నికార్ రోడ్, బలార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.

ఆంధ్ర చేనేత, చేతివస్తువులకు విదేశ మార్కెటు పెంపు

1970-71-కి రెట్టింపు అవకాశాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 8: 1965—66 సం.లో 2.2 కోట్లుమాత్రమే వున్న చేనేత వస్త్రాలచేతితో తయారుచేసినవస్తువుల విదేశీ ఎగుమతులప్రమాణాన్ని 1970—71 నాటికి 4.22కోట్ల రూపాయలమేరకు పెంచడానికి అవకాశాలున్నాయని పరిశోధనవల్ల రుజువైంది. ఈ సర్వే విదేశీ వ్యాపారంలో పరిశోధనలు చేసే భారత సంస్థవారు చేశారు. అయితే యీ ఎగుమతుల పెంపు ఉత్పత్తి విషయంలో ప్రత్యేక లక్ష్యశుద్ధి, శ్రద్ధవున్నప్పుడే సాధ్యం అని కూడా యీ సంస్థ పేర్కొన్నది.

ఉదాహరణకి సిల్కు దుస్తులకు సంబంధించిన 22 లక్షల రూపాయల బేరం ఒకదానిని ఆ సంస్థ శక్తి సామర్థ్యాల లోపంవల్ల అందుకోలేకపోవడం జరిగింది.

ఇది యిలా వుండగా మన గాజులకు విదేశాలలో ఎంత మార్కెట్ వున్నదో యిక్కడి తయారీదారులకు బొత్తిగా తెలియదు.

ఒంగోలు తాలూకా మూసీ ప్రాజెక్టు

19 వ తేదీన శంకుస్థాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 9: గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకాలోని మూసీ ప్రాజెక్టుకు నీటిపారుదలశాఖామంత్రి శ్రీ శీలంసిద్ధారెడ్డి జూన్ 19 వ తేదీన శంకుస్థాపన జరుపుతారు. ఈ ప్రాజెక్టుకు 15 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా.

దీనికింద నాలుగు గ్రామాలలో 10 వేల ఎకరాం సాగుకు తోడ్పడుతుంది. గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రోండా నారపరెడ్డి ఈ ప్రాజెక్టు సత్వరంగా నిర్మించాల్సిన అవసరాన్ని గురించి నేడు మంత్రికి నివేదించారు.

—:o:—

బెంగుళూరు, జూన్ 9 : మెట్రికో ఒలింపిక్ పోటీలకు పంపే అథ్లెటిక్ బృందాన్ని నిర్ణయించడం కోసం ఇక్కడ జరుగుతున్న టెస్టులలో ప్రవీన్ కుమార్ మరొకసారి హెచ్‌ను 64 మీటర్ల దూరం విసరడం ద్వారా మెట్రికో పోటీలలో పాల్గొనే అవకాశాన్ని సంపాదించుకున్నాడు.

ధర్మ అప్పారావు కాలేజి, నూజివీడు

వేసవి సెలవుల అనంతరము 27-6-'68 న పునఃప్రారంభము

పి. యు. సి., బి. ఏ., బి. కాం., బి. ఎస్ సి, క్లాసులకు ఎడ్మిషనులు 20 వ తేదీ నుండియే ప్రారంభమగును. దరఖాస్తు ఫారములు మూడు రూపాయిలకు మా ఆఫీసులో లభించును.

కావలెను

లెక్చరర్లు, ట్యూటర్లు డిమాన్‌స్ట్రేటర్లు : ఫస్టు లేక సెకండు క్లాసు (50%) మాస్టరు డిగ్రీలున్నవారు సర్టిఫికెట్ నకళ్లతో దరఖాస్తులు మాకును-ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రారువారికిని - జూన్ 20 వ తేదీలోగా చేరునట్లు పంపవలెను.

మాటిపిడు 1—6—68

ఎట్టోజు మాధవాచార్యులు, ఎం. ఏ.,
ప్రిన్సిపాలు అండ్ కరస్పాండెంటు.

ప్రింటింగు మరియు డిజైనింగ్
13 వ నేషనల్ అవార్డ్స్ - 1967
కు
ఎంట్రీలు అందుకొను తేదీ పొడిగింపు

అందమైన ప్రింటింగునకు మరియు పుస్తకములు, ఇతర పబ్లికేషనుల డిజైనింగ్‌నకు 13 వ జాతీయ బహుమతి మంజూరు చేయుటకై నడుపబడుతున్న పోటీకు ముద్రణకులు, ప్రచురణకర్తలు, వర్తకశాలలు, ప్రకటనదారులు, ప్రకటన ఏజెన్సీలు, కమర్షియల్ ఆర్ట్ స్టూడియోలు, న్యూస్ పేపర్లు, పీరియాడికల్స్, బుక్ బైండర్లు వగైరాల నుండి యెంట్రీలను అందుకొను ఆఖరు తేదీ 1968 జూన్ 30 వరకు పొడిగింపబడినది.

నిబంధనలకు మరియు ఎంట్రీ ఫారములకు :—

కే. సి. కృష్ణన్, డ్రాడక్షన్ మేనేజర్,
డైరెక్టరేట్ ఆఫ్ అడ్వర్టైజింగ్ అండ్ విజువల్ పబ్లిసిటీ,
మినిస్ట్రీ ఆఫ్ ఐ & బి, కర్జన్ రోడ్ బారెక్స్, న్యూఢిల్లీ-1.

davp 68/129

Printed and Published for Nageswara Rao Estates Privat Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667, 5226.

ఆహారోత్పత్తిని పెంచండి

క్రాంప్టన్-యస్ యఫ్ పంపు సెట్టులు మరియు క్రాంప్టన్ స్టార్టర్లతో

క్రాంప్టన్-యస్ యఫ్ పంపుసెట్టులు:సామర్థ్యంగా ఎట్టి ఒడుదుడుకులు లేకుండా పని చేయుటకు డిజైనుకావింపబడి. క్రాంప్టన్ స్టార్టర్లతో మీ పొలాలకు నీరు పెట్టుకోడానికి విశిష్టమైనవి. అతితక్కువ ఖర్చుతో నిర్వహించవచ్చు. రిపేరీలుండవు. సాధారణ జాగ్రత్తతో విడిభాగాల పిరియాయింపు అవసరముండదు. క్రాంప్టన్ మోటారులు: స్క్రీన్ రక్షణ గలవి లేక 'A' క్లాస్ ఇన్సులేషన్‌తో ఎంత మాత్రము కారని ఎన్‌క్లోజ్‌డ్. 1 H.P. నుండి 10 H.P. రేటింగులవరకు 'E' క్లాస్ ఇన్సులేషన్‌తో ఫాను చేతచలబడేవి. తయారు చేయువారు:

క్రాంప్టన్ గ్రీవ్స్ లిమిటెడ్, బాంబాయి.
క్రాంప్టన్-పార్కిన్‌సన్ లిమిటెడ్, ఇంగ్లండు వారి లైసెన్సును అనుసరించి.

SF-పంపులు—క్రాంప్టన్ మోటారులకు అనువుగా బేస్ ప్లేటులతోను వంగే ఫ్లెక్సిబుల్ కప్లింగులతోను. తయారు చేయువారు: సుబ్బయ్య పౌండరీ, కోయంబత్తూరు.

క్రాంప్టన్ స్టార్టర్లు—ఏ తయారీ మోటారులకైనాసరే వీటిని ఉపయోగించడము నిరపాయకరము. సింగిల్ ఫేసింగ్ ప్రింబెలర్, నో-వోల్టు కోయిల్ మరియు థెర్మల్ ఓవర్‌లోడ్ రక్షణ ఏర్పాట్లుతో,

క్రాంప్టన్ భారత దేశంలో ఎక్కువగా అమ్ముడు పోయే మోటారులు.
S.F. క్రాంప్టన్ స్టార్టర్‌లో పొలాలకు నీరు పెట్టడానికి విశిష్టమైన పంపుసెట్టులు.
క్రాంప్టన్ స్టార్టర్ భారతదేశంలో వ్యవసాయదారులు ఎక్కువగా వాడేదేనది.



Crompton-SF

మీ అవసరాలకు మీ దగ్గర ఉండే క్రాంప్టన్ డీలరును సంప్రదించండి. లేక
ది క్రాంప్టన్ ఇంజినీరింగ్ కం., (మ) లిమిటెడ్
19/66, మచిలీపట్నం రోడ్, విజయవాడ 183/184, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్ (DN)
హెడ్ఆఫీసు: 49/51, సెకండు లైను విచి, మద్రాసు-1.

ce-4088